



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
సోమవారం 30 జూన్ 2025 పేజీలు 9

## ఎన్నికల సమయంలోనే రాజకీయాలు..

# ఎన్నికల అనంతరం కాలనీల అభివృద్ధి సంక్షేమం ముఖ్యం

- ప్రజా ప్రయోజనం కాలనీలకు కావాల్సిన మౌళిక సదుపాయాల కల్పనకు ప్రాముఖ్యం
- కమలానగర్ కాలనీ వాసుల సమావేశంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః‌ప్రజల ప్రయోజనం, కాలనీల వాసులకు కావాల్సిన మౌళిక సదుపాయాల కల్పన కోసం ప్రజా ప్రతినిధులు పని చేయాలి అందులో భాగంగానే 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో నిరంతరం ప్రజల మధ్యలో ఉంటు ప్రజా సంక్షేమం కోసం పని చేస్తున్నానని ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరె డ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. అందులో భాగంగానే గత కొన్ని సంవత్సరాల క్రితం కమలానగర్ కాలనీల వాసుల వచ్చిన రహదారి సమస్యలో తన చిన్ననాటి మిత్రుడు, క్లాస్ మేట్‌ను కాదని కాలనీ వాసుల పక్షాన నిలబడి ప్రజాసంక్షేమం కోసం పని చేశానని గుర్తు చేశారు. కేవలం ఎన్నికల సమయంలోనే రాజకీయాలు కానీ ఎన్నికల అనంతరం కాలనీల వాసులు కాలనీ అభివృద్ధి కోసం ఐకమత్యంతో పని చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఆదివారం కమలానగర్ కాలనీ సంక్షేమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కాలనీ లో నెలకొన్న సమస్యను పరిష్కరించినందుకు ఎమ్మెల్యే దేవిరెడ్డికి కమ్యూనిటీ హాల్‌లో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజాప్రతినిధిగా నిరంతరం ప్రజల మధ్యలో ఉంటు ప్రజా సంక్షేమం కోసం పని చేయడమే ధ్యేయంగా తాను ముందుకు సాగుతానని అందులో బాగంగానే దేశంలోని ఏ నియోజకవర్గంలో లేని సౌకర్యాలను కల్పించానని గుర్తు చేశారు. కొంత మంది నాయకులు పని చేయకున్నా కూడా సోషల్ మీడియాలో తామే చేసినట్లు ప్రచారం చేయించుకుంటున్నారని ఇదివారి విజ్ఞతకే వదిలేస్తానన్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు తెలిపిన సమస్యలను పరిష్కరిస్తానన్నారు. కాలనీల వాసుల సౌకర్యార్థం రైతు బజార్ చౌరస్తాలో బస్టాండ్ ఏర్పాటు, ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. చింతల్‌కుంట నుంచి హయత్‌నగర్ వరకు ఏర్పాటు చేయనున్న ప్లై ఓవర్ బ్రిడ్జిని పిల్లర్లతో కూడిన ప్లై ఓవర్ బ్రిడ్జిగా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నానని తెలిపారు. కాలనీల వాసులు ఎన్నికలపుడు మాత్రమే రాజకీయాలు చూసుకోవాలన ఎన్నికల అనంతరం అందరు ఐకమత్యంతో ఉండి కాలనీ అభివృద్ధి కోసం ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా కాలనీ వాసలు ఎమ్మెల్యే దేవిరెడ్డిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ మాజీ కార్పోరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, వనస్థలిపురం తూర్పు కాలనీల జెఎసి చైర్మన్ దీపావళి శ్రావ ణ్‌కుమార్, ఉద్యమ నాయకులు, బిఆర్ఎస్ నాయకులు మిట్టకంటి సత్తిరెడ్డి, కమలానగర్ మిగతా 2లో

# ఎల్లమ్మ కల్యాణం చూతమురారండి

- నేటి నుంచి బల్కంపేటలో కల్యాణోత్సవాలు
- మూడు రోజుల పాటు కన్నుల పండువగా వేడుకలు
- అమ్మవారి దర్శనానికి తరలిరానున్న భక్త జనులు
- ఉత్సవాల నిర్వహణనకు పకడ్బందీగా సర్కారు ఏర్పాట్లు





అమీర్ పేట,మేజర్ న్యూస్: ఆషాడం వచ్చిందంటే హైదరాబాద్ నగరమంతా బోనాల సందడి మొదలవుతుంది.గోల్కొండలో తొలిబోనంతో బోనాల జాతర ప్రారంభమవుతుంది.అదే విధంగా బల్కంపేటలోనూ ఎల్లమ్మ కల్యాణం సంబరాలు అంబరాన్ని అంటుతాయి.ఈ ఏడాది కూడా భక్తులంతా భక్తి పారవశ్యంలో మునిగితేలేలా ఎల్లమ్మ కల్యాణోత్సవాలకు సర్వం సిద్ధమైంది.నేటి నుంచి మూడు రోజుల పాటు కన్నుల పండువగా జరగనున్న వేడుకలకు లక్షలాదిగా జనులు ఊరువాడ నుంచి తరలిరానున్నారు.ఈ నేపథ్యంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో సర్కారు పకడ్బందీ ఏర్పాట్లను చేసింది.అన్ని శాఖలను సమన్వయపరుస్తూ ఉత్సవాల నిర్వహణను పర్యవేక్షిస్తోంది.ఎల్లమ్మ కల్యాణాన్ని కనులారా వీక్షించి ఆనందాన్ని పొందాలని భక్తులను ఆహ్వానిస్తోంది. **తొలి రోజు..**ఎల్లమ్మ కల్యాణోత్సవాల్లో తొలిరోజైన నేడు సాయంత్రం నాలుగు గంటలకు క్రతువు ప్రారంభం కానుంది.తొలుత గణపతి పూజను వేదపండితుల సమక్షంలో నిర్వహిస్తారు.అనంతరం పుణ్యాహవాచనము,రుత్విగ్వరణము, కలశస్థాపన చేసి దేవతలను ఆహ్వానిస్తారు. అనంతరం ఉత్సవాలకు అంకురార్పణ జరిపించి శాక్తేయ విధానంలో ఎదుర్కోళ్ళను నిర్వహిస్తారు. **రెండు రోజు..** ఉత్సవాల్లో రెండో రోజైన జూలైట్క 1న ఉదయం 4 గంటలకు నాదస్వరం, మంగళ వాయిద్యాలతో అమ్మవారిని అభిషేకిస్తారు. ఉదయం 8 గంటల నుంచి స్థాపిత దేవతల పూజ చేస్తారు.అనంతరం మహావిద్య చండీ మూలమంత్ర అనుష్టానం,వేదపారాయణం జరుపుతారు.ఉదయం 11.51 నిమిషాలకు అభిజిత్ లగ్నం సుముహూర్తంలో జమదగ్ని మహర్షితో అమ్మవారి కల్యాణం చేస్తారు.సాయంత్రం 6 గంటలకు స్థాపిత దేవతా అనుష్టానాలు,7.30 గంటల నుంచి నీరాజనం,మంత్రపుష్పం, మిగతా 2లో

# ఐక్యంగా ఉన్నపుడే అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే

జీడిమెట్ల మేజర్ న్యూస్ : ఐక్యంగా ఉన్నపుడే అభివృద్ధి సాధ్యమని అవుతుందని, ప్రజా సమస్యల పరిష్కారానికి తన ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. ఆదివారం 132 జీడిమెట్ల డివిజన్ బృందావన్ కాలనీలో 91 లక్షలతో అభివృద్ధి చేసిన పార్కును బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ శివారు ప్రాంతాలలో జరుగుతున్న అభివృద్ధి, నూతన కాలనీలలో మౌలిక వసతులకు గత పదేళ్ళ కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కోట్లాది రూపాయలను వెచ్చించి అభివృద్ధి పరిచామని అన్నారు. అభివృద్ధిలో భాగంగా బృందావన్ కాలనీలో మిషన్ భగీరథ ద్వారా మంజీరా నీటి సదుపాయం, వీధి దీపాలతో పాటు పార్కు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. చేసిన అభివృద్ధిని చూసి కుత్బుల్లాపూర్ ప్రజలు 2023 లో జరిగిన ఎన్నికల్లో 85576 ఓట్ల భారీ మెజార్టీతో అఖండ విజయాన్ని అందించారని, నియోజకవర్గ ప్రజలకు సేవ చేసేందుకు తాను ఎప్పుడూ సిద్ధమేనని అన్నారు. కాలనీ వాసులంతా ఐకమత్యంగా ఉన్నపుడే అభివృద్ధి సాధ్యమని, బృందావన్ కాలనీ అభివృద్ధి నా బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో బృందావన్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రవి గౌడ్, ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి రమణకుమార్ రాజు, మిగతా 2లో



## ఎన్నికల సమయంలోనే రాజకీయాలు..
# ఎన్నికల అనంతరం కాలనీల అభివృద్ధి సంక్షేమం ముఖ్యం

**మొదటి పేజీ తరువాయి :**కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు టి.వి రావు, ఉపాధ్యక్షులు మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శి సుబ్బారావు, అడ్వకేట్ జి. వెంకటేశ్వర్‌రావు, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఉపేందర్‌రెడ్డి, మహిళా సంఘం అధ్యక్షురాలు మహాలక్ష్మి, కాలనీ నాయకులు గణేష్, వేణుబాబు,బిఆర్ఎస్ నాయకులుభాస్కర్ సాగర్, రాకేష్, నక్క వెంకటస్వామి యాదవ్, లగ్గోని శ్రీధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# చేతివృత్తుల ప్రదర్శన ప్రజల్లో పర్యావరణ స్పృహ పెంచింది



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : బీసీ వర్గాలకు చెందిన వృత్తి కళాకారుల చేతివృత్తులను ప్రోత్సహించడం కోసం తెలంగాణ ప్రభుత్వం బోనాల ఉత్సవాల సందర్భంగా ఐదు రోజులుగా నిర్వహించిన ప్రదర్శనకు అద్భుత స్పందన లభించింది" అని ఎంబీసీ కార్పొరేషన్ సీఈవో అలోక్ కుమార్ తెలిపారు. ఈ ప్రదర్శనకు వచ్చిన వేలాది పర్యావరణ అభిమానులు, మట్టి పాత్రలు, వెదురు వస్తువులు, చేనేత బట్టలు వంటి పర్యావరణ హితమైన ఉత్పత్తులను కొనుగోలు చేయడం ఆనందదాయకమని ఆయన పేర్కొన్నారు. "ఇది మన వృత్తి కళాకారుల చేతి శ్రమకు లభించిన గుర్తింపే కాదు... ప్రజల్లో పెరుగుతున్న పర్యావరణ స్పృహకు నిదర్శనం కూడా," అని ఆయన అన్నారు. అలోక్ కుమార్ మాట్లాడుతూ "ఈ ప్రదర్శన ద్వారా వృత్తి కళాకారుల ఉత్పత్తులకు ప్రత్యక్ష మార్కెటింగ్ వేదిక ఏర్పడింది. వారికి ఉచితంగా స్టాల్లు, వసతి, భోజన సదుపాయాలు కల్పించాం. వృత్తి కళాకారులకు ఆధునిక పద్ధతుల్లో శిక్షణ ఇవ్వడానికి వచ్చే నెల నుంచే ప్రారంభిస్తాం. ప్రజలు, కళాకారులు కోరుతున్నట్లుగా ప్రతి సంవత్సరం ఇలాంటి ప్రదర్శన నిర్వహించే ప్రతిపాదనను ప్రభుత్వానికి అందజేస్తాం.' 'చివరిగా ఆయన పేర్కొన్నదేమంటే "ఇలాంటి ప్రదర్శనలు కళాకారుల ఆర్థిక స్థితిని మెరుగుపరచడమే కాదు, వారికి గౌరవం, గుర్తింపు కూడా కల్పిస్తాయి. పర్యావరణాన్ని రక్షించాలంటే, ఇలాంటి హితమైన ఉత్పత్తులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది." అలోక్ కుమార్ వ్యాఖ్యలతో చేతివృత్తులకు మరింత ప్రోత్సాహం లభిస్తుందనే నమ్మకంతో వృత్తి కళాకారులు ఉత్సాహంగా ఉన్నారు.

# యూసుఫ్‌గూడాలో హిందూ సేవా సమితి సాంస్కృతిక కార్యక్రమం




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: హైదరాబాదులోని యూసుఫ్‌గూడా కోట్ల విజయ భాస్కర్ రెడ్డి స్టేడియం వేదికగా హిందూ సేవా సమితి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ధార్మిక, సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో వివిధ దేశాల నుంచి భక్తులు, ప్రతినిధులు పాల్గొంటున్నారు. అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా, ఫిలిప్పీన్స్ నుంచి వచ్చిన వారు కూడా ఈ సాంస్కృతిక వేడుకల్లో సాక్షిగా ఉన్నారు.అందులో భాగంగా 100 మందికి వీణ కార్యక్రమాన్ని దుర్గా మైత్రేయి నేతృత్వంలో నిర్వహిస్తున్నారు. 150 మంది పాల్గొనటంతో భాగవద్గీత పారాయణం దుర్గా మైత్రేయి ఆధ్వర్యంలో జరుగుతోంది. అలాగే 150 మంది తో ప్రత్యేక కార్యక్రమం దుర్గా మైత్రేయి, సపిటీ సమన్వయంతో కొనసాగుతోంది. 250 మంది కూచిపూడి నృత్య ప్రదర్శన జరుగుతుంది. ఈ ప్రదర్శనలో గురు కుమారి కోకా విజయలక్ష్మి, ఎ. రవి కూచిపూడి, స్నేహా, పావని, కోమల్, శ్రీలక్ష్మి తదితరులు తమ ప్రతిభను చూపిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర కొయిల శాఖ మంత్రి అతిథులుగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, మాజీ ఎమ్మెల్యే వేణు గోపాల చారి, మాజీ ఎమ్మెల్సీ శ్రీ నల్లూరి రామచంద్రరావు, భట్టి విజయసారథి, గంగాధర్ శాస్త్రి పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమ నిర్వహణకు సుబ్రహ్మణ్యం తోడ్పాటును అందిస్తున్నారు. ఇక హిందూ సేవా సమితి కొత్త కార్యవర్గాన్ని కూడా పరిచయం చేశారు. సమితి అధ్యక్షుడిగా డి.వి. రాధాకృష్ణ, ఉపాధ్యక్షుడిగా బి.సి.ఎస్.వి. సుబ్రహ్మణ్యం, కార్యదర్శిగా డి. నిర్మల, సంయుక్త కార్యదర్శిగా యు. లక్ష్మణ్, ఖజాంచీగా పి. నాగ శిరోమణి బాధ్యతలు స్వీకరించారు. అలాగే ఏ. దుర్గా మైత్రేయి, ఎం. రవి కిరణ్, ఎం. సుబ్రహ్మణ్యం, టి. రాజ్ కుమార్, డి. నిరంజన్ కుమార్, కె. ఉమామహేశ్వరి, కె. సుజాత, కె. సుబ్రహ్మణ్యం, హనుమ్ కుమార్ తదితరులు సభ్యులుగా ఉన్నారు. సమితి ప్రతినిధులు మాట్లాడుతూ ఈ కార్యక్రమాల ద్వారా సామాజిక సమరసత, సాంస్కృతిక చైతన్యం పెంపొందుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. సమాజంలోని అన్ని వర్గాలు పాల్గొని ఈ పవిత్ర సదసుకు తోడ్పాటును అందించాలనీ కోరారు.

## ఆత్మహత్యగా మలిచిన విషాదం మానసిక వ్యాధితో బాధపడుతూ భవనంపై నుంచి దూకిన మహిళ



చందానగర్ మేజర్ న్యూస్: మానసిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ఓ గృహిణి భవనంపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన చందానగర్ పరిధిలోని పాపిరెడ్డి కాలనీలో చోటుచేసుకుంది. మృతురాలు పల్కొండ కుమారి (33)గా గుర్తించబడింది. ఆమె ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లాకు చెందిన బురడ ప్రసాద్ రావుతో సుమారు 17 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వారికి ఇద్దరు పిల్లలు ఒక కుమారుడు ప్రశాంత్ కుమార్ (15), కుమార్తె రియాన్షికా (8) ఉన్నారు. ఈ మూడు సంవత్సరాలుగా కుమారి మానసిక వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతుండగా, శుక్రవారం సాయంత్రం 7:50 గంటల సమయంలో ఆమె భర్త ప్రసాద్ రావు కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి కుమారి భవనం పైనుంచి దూకి పడిపోయిందని సమాచారం అందించాడు. వెంటనే అక్కడికి చేరుకున్న ఆమె సోదరుడు పల్కొండ పల్గుణ రావు (వయసు 31, ప్రైవేట్ ఉద్యోగి, సూరారం కాలనీ నివాసి) అపస్మారక స్థితిలో తలనొప్పులతో తీవ్రంగా గాయపడిన కుమారిని కళ్లారా చూశారు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు గుర్తించారు. ఈ మేరకు పల్గుణ రావు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మానసిక స్థిరతలేమితో బాధపడుతూ తన సోదరి భవనం పైనుంచి దూకి ప్రాణాలు కోల్పోయిందని పేర్కొన్నాడు. చందా నగర్ పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు ప్రారంభించారు.ఆత్మహత్య వెనుక మానసిక ఆందోళనలే కారణమా మృత్యువుకు ముందే గృహిణి ప్రవర్తనలో మార్పులు ఉన్నాయా? కుటుంబ సభ్యుల వాదనలు, మృతురాలి వైద్య రికార్డులు, ఫోన్ కాల్ డేటా ఆధారంగా పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు.

## కాంగ్రెస్ పార్టీ సేవా దళ్ రాష్ట్ర ఇన్‌ఛార్జీగా ఆఫ్సర్ యూసుఫ్ జాహీ నియామకం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ సేవాదళ్ రాష్ట్ర ఇన్‌ఛార్జీగా కార్వాన్ నియోజకవర్గంలోని గోల్కొండకు చెందిన సీనియర్ నాయకుడు, టి.పి.సి.సి. ఉపాధ్యక్షులు ,హైకోర్టు అడ్వకేట్ అయిన ఆఫ్సర్ యూసుఫ్ జాహీ నియమితు లయ్యారు. ఈ మేరకు ఆదివారం టి.పి.సి.సి. అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ ప్రత్యేకంగా ఆఫ్సర్ యూసుఫ్ జాహీని సేవా దళ్ రాష్ట్ర ఇన్‌ఛార్జీగా నియమిం చారు. ఈ సందర్భంగా ఆఫ్సర్ యూ సుఫ్ జాహీ విలేకరులతో మాట్లా డుతూ రాష్ట్రంలో సేవాదళ్ కార్యకలా పాలను మరింత ముమ్మరం చేసేం దుకు తనవంతు పూర్తి కృషి చేస్తానని, జూబ్లీహిల్స్‌కు జరిగే ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్‌లో పాగా వేసి, ఇక్కడి సీటను కైవసం చేసుకుం టామనిఆయన జోస్యం పలికారు. జూబ్లీహిల్స్ హమారా –కాంగ్రెస్ పార్టీ కా జూబ్లీహిల్స్ హై అనే నినాదంతో ముందుకు వెళ్ళి,జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఏగుం వేస్తామ న్నారు. తనకు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ సేవా దళ్ రాష్ట్ర ఇన్‌ఛార్జీగా నియమించిం దుకుగాను ,తాను ప్రత్యేకంగా తెల ంగాణ రాష్ట్ర పార్టీ ఇన్‌ఛార్జీ మీనాక్షి నటరాజన్‌కు, టి.పి.సి.సి. అధ్యక్షులు బొమ్మ . మహేష్‌కు మార్‌గౌడ్‌లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలి యజేస్తున్నట్లు ఆయన చెప్పారు.

# ఎల్లమ్మ కల్యాణం చూతమురారండి

**మొదటి పేజీ తరువాయి :**తీర్థప్రసాద వితరణ జరుగుతుంది. **మూడో రోజు..** ఉత్సవాల్లో మూడో రోజైన జూలై 2న ఉదయం 5 గంటలకు నాదస్వర మంగళ వాయిద్యాలను అమ్మవారి కోసం మోగిస్తారు.ఉదయం 9 గంటల నుంచి స్థాపిత దేవతాపూజలు,అగ్నిప్రతిష్ట, గణపతిహోమం,స్థాపిత దేవతల మూలమంత్రి హవనం,లోక కల్యాణం కోరుతూ మహాశాంతి చండీహోమం, కలశోద్వాసనం చేసి ముగింపు క్రతువుకు ఉద్ఘాటన చేస్తారు.11 గంటలకు బలిహరణ, పూర్ణాహుతి,శాక్తేయ విధానంలో మహానివేదన మారుబోనం పెడతారు.సాయంత్రం 6 గంటలకు అమ్మవారి ఉత్సవ విగ్రహంతో పురవీధుల్లో అంగరంగ వైభవంగా రథోత్సవాన్ని నిర్వహిస్తారు. **భక్తుల భద్రతకు ప్రాధాన్యం..** బల్కంపేట ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానం ఆవరణలో జరిగే కల్యాణోత్సవాల్లో నగరం, రాష్ట్రం నుంచే కాకుండా వివిధ రాష్ట్రాలు, దేశాల నుంచి కూడా భక్తులు పాల్గొంటారు. కల్యాణాన్ని వీక్షించడమే కాకుండా మొక్కులు చెల్లించుకుంటూ ఉంటారు.నగరంలోని రద్దీ ప్రాంతాల్లో ఒకటైన అమీర్ పేట సమీపంలో ఉండడం, ఒకేసారి లక్షలాది మంది దేవస్థానానికి చేరుకోవడం నేపథ్యంలో భక్తుల భద్రతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోంది.అందుకు పోలీసు శాఖ సహకారంతో డేగ కళ్ళ నిఘాను ఉంచడంతో పాటు ముందస్తుగానే అసాంఘీక శక్తులను కట్టడి చేస్తోంది.ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలను జరిపేందుకు,దొంగలు, ఆకతాయిల బెడదను తప్పించేందుకు ప్రత్యేక టీంలను రంగంలోకి దించుతోంది.

**ఇంటి పండుగలా..** బల్కంపేట ఎల్లమ్మ కల్యాణమంటే తమ ఇంటి పండుగలా భావిస్తున్నారు నివాసితులు.భక్తులకు ఆతిథ్యం ఇచ్చి అమ్మవారిని వారంతా ప్రశాంతంగా దర్శించుకునేందుకు తమ వంతు సహాయాన్ని ప్రభుత్వాన్ని చేయడానికి ముందుకొచ్చారు.త్రాగునీటి పంపిణీ,ప్రసాద వితరణ చేసేందుకు అన్ని ఏర్పాట్లను చేసుకున్నారు.ప్రభుత్వం కల్యాణోత్సవాలకు చేస్తున్న ఏర్పాట్లకు స్వచ్ఛంధంగా సహకరిస్తూ ఎల్లమ్మ తల్లి పట్ల తమ భక్తిని చాటుకుంటున్నారు.తమ ఇంటి పండుగను అంగరంగ వైభవంగా జరుపుకుంటామని ఎంతో ఆనందంగా చెబుతున్నారు.

## ఐక్యంగా ఉన్నపుడే అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే

**మొదటి పేజీ తరువాయి :**కోశాధికారి జోగారావు, సంయుక్త కార్యదర్శి నవీన్, కార్యనిర్వాహక కార్యదర్శి వంశీ, సలహాదారులు రాజేష్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు రమేష్, శ్రీనివాస్, విశ్వనాథం, జిలాని, రిత్విక్ రాజశేఖర్, కేఎస్ఆర్ సురేంద్ర, రాజేష్, సత్తి కోడా, హరికృష్ణ, ఫెరోజ్, రవీందర్ రెడ్డి, మహేష్, శ్రీకాంత్, కార్తీక్, మురళీ, సుబ్బయ్య, సతీష్, ప్రవీణ్, వినీష్, చంద్ర, రాజు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఎల్లా గౌడ్, తోకల నగేష్, మాధవ్ రెడ్డి, నదీమ్ రాయ్, యేసు, కాలే గణేష్, బాల మల్లేష్, శ్రీకాంత్, విజయ్ హరీష్, మహిళా నాయకురాలు శ్రీదేవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డెక్కన్ అరేనాలో చరిత్ర సృష్టించిన ఎక్సలెన్సియా



అమీర్ పేట,మేజర్ న్యూస్: ప్రతిష్టాత్మక 2025 వర్సిటీ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో అందరి అంచనాలను తలకిందులు చేస్తూ ఎక్సలెన్సియా జట్టు విజేతగా నిలిచింది. డిఫెండింగ్ ఛాంపియన్ గార్డియంను ఓడించడం భారత పాఠశాల క్రీడల చరిత్రలోనే ఈ మ్యాచ్ ఒక మైలురాయిగా నిలిచిందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ విషయమై వారు మాట్లాడుతూ మ్యాచ్ ప్రారంభంలో గార్డియం ఆధిపత్యం ప్రదర్శించినప్పటికీ,ఎక్సలెన్సియా అద్భుతమైన పట్టుదలతో నిలబడిందన్నారు.తొలి సగంలో ఎలాంటి గోల్స్ పడకుండా 0–0తో స్కోరు సమంగా ముగియగా,సగం సమయం విరామంలో మైదానంలో పండుగ వాతావరణం నెలకొందన్నారు.విద్యార్థుల బ్యాండ్ ప్రదర్శనలు, స్వచ్ఛంద సంస్థల ఆహార స్టాల్స్, ఉత్సాహంగా ఉన్న ప్రేక్షకుల సందడితో స్టేడియం నిండిపోయిందని వివరించారు.రెండో సగంలో 58వ నిమిషంలో నిమిష్ 30–యార్డ్ దూరం నుంచి కొట్టిన అద్భుతమైన షాట్ స్టేడియంను ఉర్రూతలూగించిందని పేర్కొన్నారు.ఆ ఒక్క గోల్‌తో ఎక్సలెన్సియా 1–0తో విజయాన్ని ఖాయం చేసుకుందని ప్రకటించారు.చివరి విజిల్ మోగగానే మూడు నెలల క్రితం క్వాలిఫైయర్స్ నుంచి తమ ప్రస్థానాన్ని ప్రారంభించిన ఎక్సలెన్సియా ఛాంపియన్‌లుగా కిరీటం అందుకోగానే అభిమానులు మైదానంలోకి దూసుకొచ్చారని తెలియజేశారు.మ్యాచ్ అనంతరం నిమిష్‌కు బ్యాలన్ డిఓర్,గోల్డెన్ బూట్ అవార్డులు లభించాయని చెప్పారు.

# రాజ్యాంగ ఉద్యమమే భారత్‌ను రక్షిస్తుంది



కాప్రా, మేజర్ న్యూస్: భారత్ కు రక్షణ కవచంగా నిలిచిన రాజ్యాంగాన్ని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హొసబోలే ఎందుకు వ్యతిరేకిస్తున్నడు? దేశ ప్రజల మధ్య సమానత్వం నిర్దేశించే (రాజ్యాంగ పీఠిక లోని) సోషలిజం (సమాజ వాదం)ను, సెక్యులరిజాన్ని (లౌకికవాదాన్ని) ఆర్ఎస్ఎస్ ఎందుకు అడ్డుకుంటున్నది? తరతరాలుగా సామాజిక వర్గాల మధ్య సుహృద్ భావాన్ని పెంపొందిస్తున్న సెక్యులరిజాన్ని తొలగించాలని ఆర్ఎస్ఎస్ ఎందుకు కోరుతుంది? రాజ్యాంగాన్ని ఆర్ఎస్ఎస్ వ్యతిరేకించడం భారతదేశాన్ని విచ్ఛిన్నం చేయడమే! భారత ప్రజలైన మనం రాజ్యాంగాన్ని రక్షించుటకై ఎన్ని త్యాగాలకైనా సిద్ధపడాలి. రాజ్యాంగం మన దేశ ఆత్మ. సామాజిక వర్గాల గౌరవం. భారత ప్రజల భవిష్యత్తు. పేదల, స్త్రీల వెనుకబడిన తరగతుల, మైనారిటీల రక్షణ కవచం. రాజ్యాంగం వల్లనే స్వేచ్ఛ లభిస్తుంది. రాజ్యాంగం జీవించే హక్కును ప్రసాదిస్తుంది. భిన్న సామాజిక వర్గాల అభివృద్ధిని నిర్దేశిస్తుంది. రాజ్యాంగం సోదర భావాన్ని పెంచుతుంది. భారత జాతి ఐక్యతను సాధిస్తుంది. సమానత్వంతో, సాధికారిత తో కూడిన సమాజం వైపు నడిపిస్తుంది. రాజ్యాంగం భారత ప్రజల జన్మ హక్కు. రాజ్యాంగం అందరికీ అధికారాన్ని ఇస్తుంది. మానవహక్కులను అందిస్తుంది. మానవీయ సమాజాన్ని వృద్ధి చేస్తుంది. రాజ్యాంగ లక్ష్య సాధన తో భారత్ను ప్రపంచంలో అత్యున్నత స్థానాన్ని కల్పిస్తుంది. కాబట్టి ఎట్టి పరిస్థితులలోనూ భారత ప్రజల ఆశయాలను కాపాడే రాజ్యాంగ రక్షణకై నిలబడదాం. రాజ్యాంగ ఉద్యమ నిర్మాణం కొరకు శపథం చేద్దాం. రాజ్యాంగం కేంద్రంగా పాలన సాగిస్తామని చెబుతున్న ప్రభుత్వాలు రాజ్యాంగ లక్ష్యాలు సాధించడంలో ఫెయిల్ అవుతున్నాయి. అందుకే రాజ్యాంగంపై దుష్టశక్తుల దాడి పెరుగుతున్నది. రాజ్యాంగం పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలి. రాజ్యాంగ%శీ% ద్వారా భారత్ను బలోపేతం చేయుటకు ప్రతివారు తోడ్పడాలి. అందుకే రాజ్యాంగ ఉద్యమ నిర్మాణానికి పూనుకోవాలని సమాజ్వాది పార్టీ పిలుపునిస్తోంది. రాజ్యాంగ "బేసిక్ స్ట్రక్చర్" ను మార్చే హక్కు పార్లమెంటుకు లేదని 1973లో 13 జడ్జిలతో కూడుకున్న సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పునిచ్చింది. ప్రియాంబుల్, ఫండమెంటల్ రైట్స్ "బేసిక్ స్ట్రక్చర్" లో భాగమని భారత అత్యున్నత న్యాయస్థానం చెబుతుంది. అయినప్పటికీ బిజెపి ఆర్ఎస్ఎస్ లు రాజ్యాంగాన్ని మారుస్తామని పలుమార్లు ప్రకటిస్తున్నారు. అందుకే 2024 సాధారణ ఎన్నికలలో బిజెపిని ప్రజలు ఓడించినారు. అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీ కూడా రాజ్యాంగ వ్యతిరేకంగా మాట్లాడడం దురదృష్టం. జాతీయస్థాయిలో సమాజ్వాది (సోషలిస్ట్) పిడిఏ ఉద్యమం, బహుజన ఉద్యమం, ద్రవిడ ఉద్యమం, ఆదివాసి ఉద్యమం, స్త్రీ, మైనారిటీ ఉద్యమాలు, ప్రజాస్వామిక వాదులు, పురోగామిశక్తులు రాజ్యాంగ రక్షణలో ఉన్నారు. రాజ్యాంగ రక్షనే దేశ రక్షణ. రాజ్యాంగ ఉద్యమం తోటే సామాజిక మార్పు సాధ్యమవుతుందని సమాజ్వాది పార్టీ నమ్ముతుంది. రాజ్యాంగ వ్యతిరేక శక్తులను భారత ప్రజలు నిలదీయాలనీ. బలమైన రాజ్యాంగ ఉద్యమంతో రెండో స్వాతంత్ర్య పోరాటానికి సిద్ధం కావాలని సమాజ్వాది పార్టీ పిలుపునిస్తుందని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ సింహాద్రి ప్రకటించారు. ఈ సమావేశంలో సమాజ్వాది పార్టీ రాష్ట్ర నాయకులు, ఉపాధ్యక్షులు డాక్టర్ నిమ్మ తోట వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ సెక్రటరీ లక్ష్మణ్ కోకటి లు పాల్గొన్నారు.

## అలరించిన ఫణ ఓరుగంటి రికార్డ్ ఈవెంట్



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 29 : రాగాల పల్లకిలో శృతిలయలు సంస్థ వ్యవస్థాపకుడు ఫణి ఓరుగంటి నిర్వహణలో 12 గంటల పాటు నిర్విరామ రికార్డ్ ఈవెంట్ ప్రేక్షకులను ఎంతగానో అలరించింది. సమృద్ధి ఇన్ఫ్రా డెవలపర్స్ అధినేత , తెలంగాణా రాష్ట్ర జాతీయ మానవ హక్కుల కమీషన్ వైస్ ఛైర్మన్ (లీగల్ పానెల్) ఫణి ఓరుగంటి 35 మంది సినీ నేపథ్య గాయకులు పాడిన 121 సినీ గీతాలు 12 మంది సహ గాయనీమణులతో కలిసి నిర్విరామంగా 12 గంటల పాటు అలపించి వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్, జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించారు. కార్యక్రమానికి ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇండియా చీఫ్ కోఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్, జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ కోఆర్డినేటర్ డాక్టర్ నాగశ్రీ పాల్గొని రికార్డులను అందజేశారు. ఈ సందర్భంగా బింగి నరేందర్ గౌడ్ మాట్లాడుతూ.. ఫణ మొదటి పాట ఎంత ఉచ్ఛాహంగా మొదలుపెట్టారో 121 వ పాట కూడా అదేస్థాయిలో పాడారని తెలిపారు . ఫణి దృఢ సంకల్పం చాలా గొప్పదని కొనియాడారు. ఎన్నో రికార్డ్ ఈవెంట్స్ హాజరవుతున్నామని కొన్నింటిలో మాత్రమే సంతృప్తి పొందుతామని పేర్కొన్నారు . శ్రోతలను కట్టి పడేసే అద్భుతమైన ప్రదర్శన కనపర్చిన ఫణి ఇంకా వృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. సహ గాయినీలు అందరూ ప్రతిభ కనబర్చారని కీర్తించారు. కార్యక్రమానికి కోఆర్డినేటర్, వ్యాఖ్యాతగా, ప్రముఖ గాయని యోగిత అక్కిరాజు సహకరించారు.

## హైదరాబాద్‌లో 'దస్ పైసా కా పోస్ట్కార్డు' పుస్తక ఆవిష్కరణ



బంజారాహిల్స్,మేజర్ న్యూస్: హైదరాబాద్, జూన్ 2025: ఒకప్పటి ఆత్మీయ సంబంధాలను గుర్తుకు తెచ్చే 'దస్ పైసా కా పోస్ట్కార్డు' పుస్తకాన్ని రిటైర్డ్ ఆర్మీ ఆఫీసర్ కెప్టెన్ ఎస్ఎన్ అహ్మద్ రచించారు. బేగంపేటలోని ది ప్లాజా హోటల్‌లో నటుడు, దర్శకుడు వినయ్ వర్మ, బీఎన్ఐ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజనా షా ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వినయ్ వర్మ మాట్లాడుతూ, ఈ పుస్తకం చేతితో రాసిన ఉత్తరాల జ్ఞాపకాలను గుర్తు చేస్తుందని, ఆనాటి భావోద్వేగాలను పునర్జన్మనిస్తుందని అన్నారు. సంజనా షా, అహ్మద్ రచనలోని కథలు సమాజంపై ప్రభావం చూపే సందేశాలతో నిండి ఉన్నాయని పేర్కొన్నారు. కెప్టెన్ అహ్మద్ మాట్లాడుతూ, ఈ పుస్తకం 1960 యుగాన్ని స్మరించేలా, సైనికులకు అంకితం చేసిన రచనగా ఉంటుందని తెలిపారు.

# గ్రేటర్ ఎన్నికలలో కాంగ్రెస్ జెండా రెప రెపలాడాలి : జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : వచ్చే గ్రేటర్ ఎన్నికల్లో జీహెచ్ఎంసీపై కాంగ్రెస్ జెండా ఎగర వేయడానికి కాంగ్రెస్ శ్రేణులు సిద్ధంగా ఉండాలని ఆ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఇన్ ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు ఆదేశాల మేరకు బాలాజీ ఫంక్షన్ హాల్ లో మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హజరైన హరివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ..గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హమీలైన ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి విజయవంతంగా అమ లు చేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా పేద లకు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేయ డం అనేది కాంగ్రెస్ సాధించిన మరో ఘనత అన్నారు. ముఖ్యంగా రేషన్ కార్డ్ ఉన్న ఇంటిలోని ప్రతి ఒక్కరికి నెలకు 6 నెలలు చొప్పున, 3 నెలలకు ఒకేసారి సన్నబియ్యం పంపిణీ చేపట్టడం అనేది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే ఈ ఘనత దక్కిందన్నారు. ఉచితంగా సన్నబియ్యం పంపిణీ అనేది దేశ చరిత్రలోనే ఇది ప్రప్రథమని, ఇది తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా చేపట్టిన అద్భుత పథకమని చెప్పారు. అదే విధంగా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, రూ 500 లకే గ్యాస్ సిలిండర్ సరఫరా, 200 యూనిట్ లోపు విద్యుత్ వినియోగదారు లకు జీరో కరెంట్ బిల్ తదితర సంక్షేమ పథ కాలను తెలంగాణ




రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభు త్వం విజయవంతంగా కొనసాగిస్తుంద న్నా రు. పేద మధ్య తరగతి ప్రజలకు ఉపయోగ కరమైన అనేక కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభు త్వం అమలు చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభు త్వం చేసిన మంచి పనులను వాడ వాడలా ఇంటింటికి వెళ్లి ప్రజల్లో ముమ్మరంగా ప్రచా రం చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ నాయకు లదే అని చెప్పారు. కాంగ్రెస్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలే రానున్న గ్రేటర్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు నాందికాబోతున్నాయని , అందరూ సమైక్యం గా ఉత్సాహంగా ప్రజల్లో కి వెళ్ళాలని హరి వర్ధన్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్, మల్కాజిగిరి నియోజకవర్గం ఇంచార్జ్ లక్ష్మీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకు డు చంద్రశేఖర్, మల్కాజిగిరి ఏ బ్లాక్ అధ్య క్షుడు అశోక్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్ ఇందిరా ప్రియదర్శిని, గుండా నిరం జన్, వివిధ డివిజన్ ల అధ్యక్షులు, మహిళా నాయకురాళ్ళు పాల్గొన్నారు.

# మొబైల్ కు దూరంగా ఉంటే విద్యార్థులు లక్ష్యాలను సాధిస్తారు - అవోప రాష్ట్ర అధ్యక్షులు శంకర్ సూచన

కూకట్ పల్లి మేజర్ న్యూస్ :అవసరానికి తగ్గట్లు మొబైల్ వాడాలని, మొబైల్స్ వాడకం తగ్గిస్తే విద్యార్థుల లక్ష్యాలను సాధిస్తున్నారని ఆర్యవైశ్య ఆఫీషల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోప) రాష్ట్ర అధ్యక్షులు మలిపెద్ది శంకర్ సూచించారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ 2024..25 కు గాను మేడ్చల్ జిల్లా కు చెందిన ఆర్యవైశ్య విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచిన సుమారు 150 మంది విద్యార్థుల కు మేడ్చల్ జిల్లా అవోపా కమిటీ ఆధ్వర్యంలో ప్రతిభ పురస్కారాలను అభినందించారు. ఈ సందర్భంగా ఆదివారం కూకట్ పల్లి పి.ఏం.ఏం పాఠశాల ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమానికి అవోపా రాష్ట్ర అధ్యక్షులు ముఖ్య అతిథిగా హాజరై జిల్లా అధ్యక్షుడు పెండ్యాల నాగరాజు, ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్, కోశాధికారి సతీష్ ల చేతుల మీదుగా శంకర్ విద్యార్థుల కు పురస్కారాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ తల్లిదండ్రులను గౌరవించడం విద్యార్థులు నేర్చుకోవాల్సిన ముఖ్యమైన విషయమన్నారు నిత్యం విద్యార్థులు ఉదయం 5 గంటలకు బ్రహ్మ ముహూర్తంలో లేవడం అలవాటు చేసుకోవాలన్నారు. విద్యార్థుల అలవాట్లను




తల్లిదండ్రులు ప్రతిక్షణం గమనించాలన్నారు. తప్పుదారిలో ప్రవర్తిస్తున్నారన్న అనుమానం కలిగితే వారిని సన్మార్గంలో పెట్టాల్సిన అవసరముందన్నారు. ప్రతి విద్యార్థి తనకు తాను అన్ని రంగాల్లో మొట్టమొదటి స్థానంలో ఉండాలని సంకల్పించుకొని ఆ సంకల్పాన్ని నెరవేర్చుకునే విధంగా వారి వారి ప్రవర్తనాలను మార్చుకోవలన్నారు. కార్యక్రమంలో ఆవోప రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వందనపు శిల్ప ఆర్యవైశ్య సంఘం, రాష్ట్ర జిల్లా అవొప సభ్యులు కట్టా రవికుమార్, పార్శి ప్రకాష్ గుప్తా, ప్రవీణ్ కుమార్ గుప్తా ,రమేష్ కుమార్ గుప్తా, రఘువంశి , నవీన్, వినయ్ తో పాటుగా ఆర్యవైశ్య ప్రముఖులు వివిధ రంగాల పారిశ్రామికవేత్తలు వివిధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు జిల్లాలోని నియోజకవర్గాల యూనిట్ సభ్యులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE I ADDL SENIOR CIVIL JUDGE MEDCHAL MALKAJGIRI DISTRICT AT MALKAJGIRI
OS 353 OF 2025

Between:-
M. Satyavathi devi And Anr .....Plaintiff
And
1. The Mandal Revenue Officer
2. All concerned .....Defendants

Notice

Please take notice that the plaintiff here in have filed the above suit to declare the plaintiff's as legal heirs of late M. Sambaiah and the husband of the plaintiff, the above suit is posted to 2.7.2025. any person/ persons having any objection or claim in respect of declaration of the plaintiff as legal heirs of late M. Sambaiah may approached the hon'ble court in person or through advocate, on the said date at 10.30 am. Failing which the suit will be decided treating as no objection by any person/ persons.

M.Rajasekhar Reddy
Advocate
Vaishnavi enclave, Road no 7, House no 84,Pet Basheerabad, Brundhavan colony, Kompally, Medchal, Telanagana-68.

# ఆర్యవైశ్యులు సంఘటితంగా ఉంటూ అభివృద్ధి సాధించాలి

## : తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాతలి



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ఆర్యవైశ్యులు తమ అభివృద్ధికి సంఘటితంగా ఒకరికి ఒకరు తోడ్పడుతూ, అభివృద్ధిని సాధించాలని తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత పిలుపునిచ్చారు. ఆదివారం గాజులరామారంలో కుత్బుల్లాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా వాసా శ్రీనివాస బృందం ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుజాత పాల్గొని మాట్లాడుతూ అమ్మవారి దేవాలయ నిర్మాణాలకు శ్రీకారం చుట్టాలని సూచించారు. మహిళలకు మరింత ప్రాముఖ్యతను ఇచ్చి సంఘ అభ్యున్నతిలో భాగస్వాములను చేయాలన్నారు. అనంతరం కుత్బుల్లాపూర్ మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులుగా వాస శ్రీనివాస గుప్తా, ప్రధాన కార్యదర్శిగా దారం ఇంద్రసేనా గుప్, కోశాధికారిగా సోమిశెట్టి పవన్ కుమార్ గుప్తాలు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మహాసభ అధ్యక్షులు బెలిద రమేష్ గుప్తా, జిల్లా మాజీ అధ్యక్షులు సార్మి ప్రకాష్ గుప్తా, మహాసభ రాష్ట్ర మాజీ అధ్యక్షులు చందానాగ భూషణం గుప్తాలు పాల్గొన్నారు.

# హామ్‌స్టెక్ క్రియేటర్స్ కలెక్ట్ 2025






మాదాపూర్ మేజర్ న్యూస్ : దేశంలో ప్రముఖ సృజనాత్మక విద్యా సంస్థలలో ఒకటైన హామ్‌స్టెక్ వారి వార్షిక ప్రదర్శన "హామ్‌స్టెక్ క్రియేటర్స్ కలెక్ట్ - 2025" అట్టహాసంగా హైదరాబాద్ లోని హిట్‌ఎక్స్ ప్రదర్శన కేంద్రంలో జరిగింది. సృజనాత్మకతకు వేదికగా నిలిచిన ఈ కార్యక్రమంలో 500 మంది విద్యార్థులు ఫ్యాషన్ డిజైన్, ఇంటీరియర్ డిజైన్, ఫోటోగ్రఫీ, గ్రాఫిక్ డిజైన్, మేకప్ ఆర్టిస్ట్రీ మరియు వంట కళల్లో తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ, ఎమ్మెల్యే శ్రవణ్ యాదవ్ లు ప్రారంభోత్సవం చేశారు. ప్రముఖ డిజైనర్ నీతా లుల్లా ఫ్యాషన్ షోను నడిపించగా, ఇంటీరియర్ డిజైన్ విభాగాన్ని శబ్నం గుప్తా, ఫోటోగ్రఫీ విభాగాన్ని అవినాష్ గోవరికర్, గ్రాఫిక్ డిజైన్ విభాగాన్ని కైలాష్ నాయక్ పర్యవేక్షించారు. అలాగే, ప్రముఖులు జయంత్ రెడ్డి, గౌరాంగ్ షా, అర్వింద్ చేనీ, ప్రవీణ్ పూడి తదితరులు న్యాయనిర్ణేతలుగా పాల్గొన్నారు. 800 మందికి పైగా విద్యార్థులు తమ ప్రత్యేక ప్రతిభను,




సృజనాత్మకతను ఈ వేదిక ద్వారా ప్రజల ముందుకు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా హామ్‌స్టెక్ వ్యవస్థాపకులు మరియు సీఈఓ శ్రీమతి అజితా రెడ్డి మాట్లాడుతూ "ఈ వేదిక యువ ప్రతిభకు అవకాశాలకే కాదు, తమ కష్టానికి గుర్తింపు లభించే చోటు. ఈరోజు ఇక్కడ రాష్ట్రంలోని ప్రముఖ కళాకారులు, నిపుణులు, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నందుకు ఎంతో




గర్వంగా ఉంది" అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా హైదరాబాద్ యువ ప్రతిభను ప్రోత్సహించే లక్ష్యంతో, సృజనాత్మకతకు వేదికగా నిలిచింది. ప్రత్యేకత కలిగిన డిజైన్లు, ఉత్పత్తులు, పుస్తకాలు సందర్శకుల మన్ననలు పొందాయి. హామ్‌స్టెక్ గురించి: 10 ఏళ్ల విశ్వసనీయ వారసత్వంతో హామ్‌స్టెక్ ఇప్పటివరకు 14,000 మందికి పైగా విద్యార్థులకు శిక్షణ, 27,000 మందికి ఉద్యోగావకాశాలు, 8,000 మందికి పైగా ఉధ్యమశీలులను సృష్టించి, ఫ్యాషన్ డిజైన్, ఇంటీరియర్ డిజైన్, ఫోటోగ్రఫీ, గ్రాఫిక్ డిజైన్, మేకప్ ఆర్టిస్ట్రీ, వంట కళలలో అగ్రగామిగా నిలిచింది. ప్రఖ్యాతి గాంచిన మెంటార్లు మరియు నిపుణుల బృందం ద్వారా విద్యార్థులకు నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం, పరిశ్రమలకు అవసరమైన అనుభవం అందిస్తూ హామ్‌స్టెక్ తన సృజనాత్మక విద్యా ప్రయాణాన్ని కొనసాగిస్తోంది.

# వేముల పృథ్వీ చౌదరికి ఎల్బీనగర్ వాసుల శుభాకాంక్షలు

## పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాతో సత్కరించిన హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నేలపాటి రామారావు, కాలనీల సంక్షేమ సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులై పదవీ బాధ్యతలు స్వీకరించిన వేముల పృథ్వీ చౌదరిని ఎల్బీనగర్ వాసులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్ మార్కెట్ కమిటి డైరెక్టర్ నేలపాటి రామారావు సారథ్యంలో ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని పలు కాలనీల సంక్షేమ సంఘం ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ మార్కెట్ కమిటి డైరెక్టర్ నేలపాటి రామారావు పృథ్వీ చౌదరికి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పృథ్వీ చౌదరి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత పటిష్టం కావాలని, ప్రజలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించే విధంగా కృషి చేయాలని ఈ సందర్భంగా నేలపాటి రామారావు ఆకాంక్షించారు. శుభాకాంక్షలు



తెలిపిన వారిలో ప్రశాంత్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బాలాజీనాద్, రంగయ్యచౌదరి, కృష్ణమూర్తి, పి.వెంకటేశ్వర్‌రావు, యువిఎన్ బాబు, గంగాధర్, దాసు, సత్యనారాయణ, నర్సయ్య, సాంబశివరావు, స్వర్ణమాధవి, నలదాల రవి, తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు.

# టాప్ 12 మంది బాక్సర్స్ పాల్గొనడం గర్వించదగ్గ విషయం : ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి




ఎల్బీనగర్ మేజర్ న్యూస్: టాప్ 12 మంది బాక్సర్స్ పాల్గొనడం గర్వించదగ్గ విషయం అనిఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. ఎలైట్ ఉమేన్స్ నేషనల్ లేవేల్ బాక్సింగ్ టోర్నమెంట్ 2025 కార్యక్రమం ఆదివారం సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ, ఒలింపిక్స్ మెడలిస్టులు ,వరల్డ్ ఛాంపియన్స్ పాల్గొనడం చాలా ఆనందదాయకంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు స్టేట్ సెక్రటరీ రవీందర్, అధ్యక్షులు మన్మోహన్,సరూర్ నగర్ స్టేడియం కోచ్ కుమార్,నిజాం కాలేజ్ గ్రౌండ్ బాక్సింగ్ కోచ్ దుర్గ ప్రసాద్, ఎల్ బి నగర్ నియోజకవర్గ భారస పార్టీ యువజన అధ్యక్షులు రవి ముదిరాజ్, సొంటి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బేగంపేట విమానాశ్రయంలో కేంద్ర మంత్రి అమిత్ షాకు ఘన స్వాగతం పలికిన కేంద్ర మంత్రి -జిల్లా కలెక్టర్-నగర పోలీస్ కమీషనర్







సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నిజామాబాద్ జిల్లా వినాయకనగర్‌లో జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించేందుకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఆదివారం ఉదయం బేగంపేట్‌లోని విమానాశ్రయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి ప్రత్యేకంగా అమిత్ షానుకల్పి పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. అదేవిధంగా హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్‌లుకూడ కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను మర్యాద పూర్వకంగాకల్పి పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు.

# ముందస్తు జాగ్రత్తలే ఆరోగ్యానికి రక్ష

## మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్




నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఆరోగ్యంపై మనం తీసుకునే జాగ్రత్తలే రాబోయే రోజుల్లో మనం సంతోషంగా జీవించేందుకు అవకాశం ఉంటుందని, దీర్ఘకాలం ఆరోగ్యంగా జీవించడం మన చేతుల్లోనే ఉందని మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లీ పరిధిలోని రీచ్ హాస్పటల్ ఆధ్వర్యంలో 3కే రన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన ఆరోగ్యం మన చేతుల్లో అన్న అవగాహన కల్పిస్తూ వందలాది మందిని ఒక చోట చేరి, ఎంతో ఉత్సాహంతో కలిసి నడుస్తూ అందరికి ఒక నూతనోత్తేజాన్ని కల్పిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రీచ్ హాస్పిటల్ ఎండి డాక్టర్ రామకృష్ణ రెడ్డి, డాక్టర్లు చంద్రకిరణ్, సృజన రెడ్డి, అక్షయ్, నవనీత, తిరుపతి, స్థానికులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న స్మృతి, సిరిమా అక్క, చెల్లెళ్ల కూచిపూడి అరంగేట్ర ప్రదర్శన





రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 29 : శారదా నృత్య నికేతన్ అధ్యక్షురాలు గురు శైలజ ప్రసాద్ శిష్యురాలు స్మృతి సిరిమా కూచిపూడి అరంగేట్ర ప్రదర్శన రవీంద్రభారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ అలేఖ్య పుంజాల హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గురు
శైలజ ప్రసాద్ వద్ద కూచిపూడి విద్యను అభ్యసించి ఆరంగేట్ర ప్రదర్శన ప్రదర్శించడం అభినందనీయమన్నారు. చిన్నప్పటినుండి నాట్యంపై మక్కువతో కూచిపూడి నేర్చుకుంటున్నారని తెలిపారు. కూచిపూడిలో చాలా ప్రదర్శనలు ప్రదర్శించారని వివరించారు. శృతి 16సంవత్సరాల వయస్సు 12 వ తరగతి చదువుతుంది. సిరిమా 13 సంవత్సరాల వయస్సు 9వ తరగతి చదువుతుంది. వీరిద్దరూ గచ్చిబౌలిలోని చీరెక్ ఇంటర్నేషనల్ స్కూల్లో చదువుతున్నారు. వీరిద్దరూ కలిసి స్కూల్లో కూడా చాలా ప్రదర్శనలు ఇచ్చారని పేర్కొన్నారు. స్మృతి నాట్యం,చదువుతోపాటు టెన్నిస్ చెస్ లో కూడా రాణిస్తుందన్నారు. సిరిమా నాట్యం, చదువుతోపాటు బాస్కెట్ బాల్ ప్లేయర్ , ఎడిటింగ్ లో రాణించడం అభినందనీయమన్నారు. ముందుగా ప్రణమామ్యహం శివ స్తుతితో మొదలై అన్నమాచార్య కీర్తన, భామాకలాపం, దేవి స్తుతి, తిల్లానా, మంగళంతో వీరిద్దరి నృత్య ప్రదర్శనలు ప్రదర్శించారు. నట్టువాంగం



పై గురు శైలజ ప్రసాద్ వోకల్ : మంతా శ్రీనివాస్ మృదంగం: శ్రీధరాచార్య వాయిలిన్: అనిల్ కుమార్ తబలా : శ్రీకాంత్ ఫ్లూట్ : రమణ వాయిద్య సహకారాన్ని అందించారు.

# ఆలయాల పురోభివృద్ధికి ఎల్లవేళలా సహాకరిస్తా : ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి







మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ఆలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలు అని, వాటి అభివృద్ధికి ఎల్లవేళలా తన వంతు సహాయ సహాకారం ఉంటుందని మల్కాజిగిరి ఎమ్మె ల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం
ఆయన, గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ తో కలిసి డివిజన్ పరిధిలోని గోపాల్ నగర్ లో గల శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవాలయంలో నిర్వహించిన యాగశాల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హజరైనారు.ఆలయ ఆవ రణలో జరిగిన చండీయాగం, హెూమం తదిత ర ప్రత్యేక పూజ కార్యక్రమాలలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ..గౌతం నగర్ డివిజన్ పరిధిలోని జెఎల్ ఎస్ఎన్ నగర్ లో దేవాదాయ శాఖ భూముల విషయంలో పర్మి నెంట్ స్టే ఆర్డర్ తీసుకు వచ్చి నివాసితులకు న్యాయం చేశామని తెలిపారు. అదే విధంగా
ఎంఎల్ డీ వాటర్ రిజర్వాయర్, ఆర్ యుబి నిర్మాణం తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఉమామహేశ్వర్, మధుసూదన్, సాంబమూర్తి, భాస్కర్, శ్రీని వాసులు సాంబమూర్తి, సత్యనారాయణ, విష్ణుమూర్తి, ఉషాదేవి, సరోజ, బిఆర్ఎస్ నాయకులు వెంకన్న, బైరు అనిల్, సిద్ధిరాము లు, కృష్ణగౌడ్, హేమంత్ పటేల్, శశిధర్, వాసు,లావణ్య, శ్రీలత,సుధ తదితరులు పాల్గొన్నారు

# ట్యాక్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా సీఏ చంద్రశేఖర్ వేముల



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ ,:
తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ ట్యాక్స్ బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ సీఏ చంద్రశేఖర్ వేముల ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. నగరంలో ఆదివారం అసోసియేషన్ ప్రస్తుత అధ్యక్షుడు సీఏ హితేశ్ జైన్ అధ్యక్షతన జరిగిన వార్షిక సాధారణ సభలో 2025-2026 సంవత్సరానికి కార్యవర్గానికి ఎన్నికలు ఎలెక్షన్ ఆఫీసర్ అమృత్ కుమార్ పారదర్శకంగా నిర్వహించారు. నూతన అధ్యక్షులుగా సీఏ చంద్రశేఖర్ వేముల తోపాటు ఉపాధ్యక్షులుగా సీఏ పీవీ నారాయణ రావు, కార్యదర్శిగా సీఏ ఆశిష్ జోషి, సంయుక్త కార్యదర్శిగా ఐటిపి అజయ్ కుమార్ భవలే, కోశాధికారిగా టాక్స్ అడ్వొకేట్ సోమేశ్వర్ నెమాని లు ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా సీఏ చంద్రశేఖర్ వేముల మాట్లాడుతూ, ఉభయ తెలుగు రాష్ట్రాల్లో



టాక్స్ బార్ అసోసియేషన్ను బలోపేతం చేయడం, కొత్త సభ్యులను చేర్చడం, వర్క్షాప్లు మరియు సెమినార్ల ద్వారా విద్యా వేదికలను అందించడం, రెగ్యులేటరీ అధికారుల మధ్య వారధిగా వ్యవహరించడం, ప్రభుత్వ వేదికలపై ప్రోఐయాక్టివ్ పాత్ర పోషించడం, అసోసియేషన్కు మరింత గుర్తింపు తీసుకురావడం ప్రధాన లక్ష్యాలు అని తెలిపారు. ఈ సభలో అసోసియేషన్ పూర్వ అధ్యక్షులు సీఏ రాందేవ్ భుటాడా, సీఏ పూర్ణచంద్ర రావు, ఐటిపి మధుసూదన్ బోజ్జా, సీఏ వెంకట రామ్, తెలంగాణ ట్యాక్స్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నర్సింహారావు తదితరులు నూతన కార్యవర్గాన్ని అభినందించారు.

## ఆర్యవైశ్య మహాసభ సంఘం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



చార్మినార్, మేజర్ న్యూస్: డాక్టర్స్ డే జూలై 1 సందర్భంగా ఆదివారం నాడు దూద్ బోలి వాసవి భవనం లో మహాసభ అధ్యక్షులు సరాబు లక్ష్మణ్ గుప్త సంఘం నాయకులు దొరటి ఆనంద్ గుప్తా అధ్యక్షతన హైదరాబాద్ జిల్లా హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ సంఘం దూద్ బోలి వారిచే సంయుక్తంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. టి ఎక్స్ హాస్పిటల్స్ డాక్టర్ గజ్జల నరేష్, న్యూరో సర్జన్ డాక్టర్ కరెంట్ పటేల్, ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ సౌమ్య, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ జయశంకర్, ఫిజియోథెరపీ స్పెషలిస్ట్ మహాలక్ష్మి డాక్టర్ మహాలక్ష్మి డెంటల్ స్పెషలిస్ట్ వారి సహకారంతో వైద్య బృందం ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శ్వాస పోషకు సంబంధించి, నరాలకు సంబంధించి, బొక్కలకు సంబంధించిన రోగాలపై ఈరోజు ప్రత్యేకంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో దాదాపు 260 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపించేశారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి స్థానిక ప్రజల నుండి భారీ స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య మహిళా మండలి సభ్యులు పూర్తి సహకారం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోలేటి దామోదర్ గుప్తా (మాజీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ )ఆత్మీయ అతిథులుగా కూర జయరాములగుప్త అల్లాడి నాగభూషణం గుప్తా కాశెట్టి పాండు గుప్తా విశిష్ట అతిథిగా నిరంజన్ యాదవ్ హాజరయ్యారు.. మహాసభ అధ్యక్షులు సరాబు లక్ష్మణ్ గుప్తా, ప్రధాన కార్యదర్శి కటకం శివకుమార్ గుప్తా అదనపు కార్యదర్శి కోకోల సత్యం గుప్తా, ప్రాజెక్ట్ చైర్మన్ కోన వెంకట గోపాలకృష్ణ గుప్తా దూద్ బలి సంఘం అధ్యక్షులు దోరేటి ఆనంద్ గారు ప్రధాన కార్యదర్శి బుస్సా సంతోష్ కుమార్ గుప్తా కోశాధికారి సీతారాం గుప్తా ఆర్గనైజింగ్ సెక్రటరీ సుధాకర్ గుప్తా ఉపాధ్యక్షులు కూన లక్ష్మణ్ గుప్తా కార్యవర్గ సభ్యులు బాలేష్, రమేష్ వీరేష్ ధనరాజ్ లవకుశ సుధాకర్ శివ కుమార్ కిషోర్ నర్సింగ్ రావు పాల్గొన్నారు.

## నటరాజ్నగర్ నల్లపోచమ్మ దేవాలయానికి అరవింద్ కుమార్ గౌడ్ విరాళం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ప్రసిద్ధ సంఘ సేవకులు, శ్రీ శ్రీ శ్రీ నల్లపోచమ్మ మహంకాళి దేవాలయ కమిటీ గౌరవ సలహాదారులు మరియు తెలుగుదేశం పార్టీ జాతీయ పోలిట్ బ్యూరో సభ్యులు అరవింద్ కుమార్ గౌడ్ ఈరోజు నటరాజ్నగర్లోని శ్రీ నల్లపోచమ్మ తల్లికి అంకితముగా సుమారు 2.25 కిలోల వెండిని దానం చేశారు.ఈ వెండితో అమ్మవారికి కవచము, కిరీటము, అభయ హస్తాలు వంటి ఆభరణాలు రూపొందించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమం ఆలయ ప్రాంగణంలో కమిటీ సభ్యుల సమక్షంలో శు భంగా జరిగింది.వెండిని అందించిన దాతకు ఆలయ కమిటీ అధ్యక్షుడు దోర్తుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కట్ట శ్రీనివాస్, కోశాధికారి డి. గోపాల్, సలహాదారులు చంద్రశేఖర్, వేణు ముదిరాజ్, వేణు కుమార్ గౌడ్, కట్ట నర్సింగ్ రావు, నిరంజన్ బాబు, నందకిషోర్, ఉపాధ్యక్షులు నర్సింగ్ రావు, అంజయ్య, రమేష్, జయరాం, రాకేష్, ఫోటోగ్రాఫర్ రాజు, కుమారస్వామి, పాపయ్య, రాంకుమార్ తదితరులు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ "అమ్మవారి ఆశీస్సులతో ఆలయ అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఇలాంటి దాతల సహకారం వల్లే దేవాలయం మరింత భక్తుల హృదయాల్లో నిలిచిపోతుందని" పేర్కొన్నారు.



కర్మన్ ఘాట్ శ్రీ ధ్యానాంజనేయ స్వామి ఆలయ ధర్మకర్త ఓరుగంటి నరేష్ గుప్తా జన్మదిన సందర్భంగా చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్ , గడ్డి అన్నారం ఫ్రూట్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గణేష్ నాయక్ , మద్ది చైతన్య రెడ్డి లు శాలువాతో సత్కరించి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్

సూర్య
www.suryaa.com



## బడుగు బలహీన వర్గాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం : మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ద్వారా బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తుంది మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శ్రీ శ్రీ చిత్తరమ్మ దేవస్థానం ఆవరణలో కొండడి యాదవ రావుకు రూ. 60,000, కదలి సత్యనారాయణ కు రూ. 37,500, భల్లం ఉషారాణి కి రూ.35,000, బి.విజయరామ రాజు కు రూ. 32,500, బి.విట్టల్ కు 60,000లకు చెక్కులు పంపిణి చేశారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ నియోజకవర్గం ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకొన్నారు. పలు ఆహ్వానాలు, వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ సిఎంఆర్ఎఫ్ ఆర్థిక సహాయం నిరుపేదలకు వరంగా మారిందన్నారు. నియోజకవర్గ ప్రజలు ప్రభుత్వ సంక్షేమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాం : శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రతి కాలనీలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, ప్రతి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ పేర్కొన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణని నియోజకవర్గానికి చెందిన కాలనీ సభ్యులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానికంగా తమ ప్రాంతంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. వారు సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చే సమస్యలపై మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

## మహా న్యూస్ కార్యాలయంపై దాడిని ఖండించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ

చందానగర్ మేజర్ న్యూస్ ప్రముఖ వార్తా ఛానల్ అయిన మహా న్యూస్ ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ, పి ఎస్ సి చైర్మన్ గౌరవ ఆరెకపూడి గాంధీ మహా న్యూస్ సిఎండి వంశీ గారిని ప్రత్యేకంగా కలిసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా యాజమాన్యం, సిబ్బంది, జర్నలిస్టులకు తన మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ "ప్రముఖ మీడియా సంస్థ కార్యాలయంపై దుండగులు దాడి చేయడం దారుణం. ఇది ప్రజాస్వామ్య విలువలను కించపరచే పిరికిపంద చర్య. ఇలాంటి హేయమైన చర్యలను నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. అభిప్రాయ స్వేచ్ఛకు భంగం కలిగించే ప్రయత్నాలను సమాజం ఎప్పటికీ మన్నించదు. దాడులు, బెదిరింపులతో మీడియాను నిమ్మకూర్చే ఆలోచన అపాయంగా ఉంటుంది. ఈ చర్యలు ప్రజాస్వామ్యానికి మంకు తెచ్చే చర్యలు. మేం అన్ని వేళలా మీడియా వెంటే ఉన్నాం" అని స్పష్టం చేశారు. ఇలాంటి దాడులకు పాల్పడిన వారిని వెంటనే గుర్తించి శిక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, మీడియా స్వేచ్ఛను రక్షించడం ప్రతి ఒక్కరి ధర్మమని పిఏసిచైర్మన్ గాంధీ పేర్కొన్నారు.

## వడియరాజులు సొసైటీ నూతన కార్యవర్గానికి పీఏసీ చైర్మన్ అభినందన



కొండాపూర్ మేజర్ న్యూస్: కొండాపూర్ డివిజన్ పరిధిలోని మార్తాండ్ నగర్ కాలనీకి చెందిన వడియరాజులు సొసైటీ సంఘానికి ఇటీవలే ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు ఈ రోజు గౌరవ ప్రజా ఖాతాల సంఘం చైర్మన్ ఆరెకపూడి గాంధీను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గాంధీ గారు నూతన కార్యవర్గ సభ్యులను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ, "సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్క సభ్యుడు కృషి చేయాలి. మీ నివాస ప్రాంతమైన కాలనీలో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు నా పూర్తిస్థాయి సహకారం అందిస్తాను," అని హామీ ఇచ్చారు. ఏ చిన్న సమస్య ఉన్నా తక్షణమే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. నూతన కార్యవర్గం సమిష్టిగా పని చేస్తూ సంఘాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వడియరాజులు సొసైటీ అధ్యక్షుడు దుర్గారావు, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శి కొండలరావు, సంయుక్త కార్యదర్శి మధు, ఖజానాదారు శ్రీనివాసులు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు బాలాజీ, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. సంఘం అభివృద్ధికి నాయకత్వం వహిస్తున్న కార్యవర్గానికి స్థానికంగా మంచి మద్దతు లభిస్తుందని స్థానికులు పేర్కొన్నారు.

## శిల్పారామంలో సాంస్కృతిక కళలకు ఆదరణ




మాదాపూర్ మేజర్ న్యూస్: శిల్పారామం మాదాపూర్‌లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఈరోజు నిర్వహించిన కథక్ మరియు భరతనాట్య ప్రదర్శనలు కళాభిమానులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. పూణే నుండి విచ్చేసిన కథక్ నర్తకి కుమారి నేహా దాంలే గణేశా వందన, తాల్ ధమార్ మరియు సంగీత అంశాలతో సుగమంగా ప్రదర్శన ఇచ్చారు. ఆమె నృత్య ప్రదర్శనలో శైలి, లయ, భావాలు ప్రేక్షకులను అలరించాయి. ఇదే కార్యక్రమంలో భరతనాట్య ప్రదర్శన కూడా ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. ప్రసిద్ధ నృత్యోపాధ్యాయురాలు అంజు అరవింద్ శిష్యబృందం "అలరిపు, పుష్పాంజలి, జతిస్వరం, అంబ స్తుతి, కావడి చిందు, అర్ధనారీశ్వర అష్టకం, ముద్దుగారే యశోద, తిల్లాన" వంటి అంశాలను సున్నితంగా ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో శిఖ, అద్రిత, ఆశ్రీత, మానస, సాద్వి, కృత్విక, నేత్ర, సమర, దియా, మైత్రి, ఎంలీన్, అమూల్య, అక్షిత తదితర యువ కళాకారులు పాల్గొన్నారు. వారి సమన్విత ప్రదర్శనకు ఘనప్రశంసలు లభించాయి. శిల్పారామం వేదికగా జరుగుతున్న ఈ తరహా కళా కార్యక్రమాలు తెలుగు సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు గొప్ప వేదికగా నిలుస్తున్నాయని నిర్వాహకులు తెలిపారు

## ఘనంగా జగన్నాత రథ యాత్ర



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో బాచుపల్లి జయదీపిక ఎస్టేట్ వారి ఆధ్వర్యంలో జగన్నాథ రథయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, 20,14వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సతీష్ రెడ్డి, బొబ్బ శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, జయదీపిక ఎస్టేట్ వాసులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ మిద్దె మైసమ్మతల్లి బోనాలు



దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ దుండిగల్ లో కుమ్మరి సంఘం వారి ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ మిద్దె మైసమ్మతల్లి బోనాల జాతర కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ బోనాల జాతర కార్యక్రమంలో పాల్గొనటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, అమరం గోపాల్ రెడ్డి, పాక్స్ వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ జెనరల్ సెక్రటరీ కోల్తూర్ మల్లేష్ ముదిరాజ్, నాయకులు హనుమంత్ రెడ్డి, ముత్యం రెడ్డి, పిట్ల కృష్ణ, మధుసూదన్, ఆకుల మధు, వీరేష్, రాజు, రమేష్, సత్యనారాయణ, ఆంజనేయులు, శ్రీశైలం, రాజు, రవి, కృష్ణ, కుమ్మరి సంఘం సభ్యులు, స్థానిక నాయకులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన తెలంగాణ క్రీడాకారులు

### టీమ్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన మల్‌రెడ్డి రాంరెడ్డి, సోలిపురం వెంకట్‌రాంరెడ్డి




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః గుజరాత్ హాండ్ బాల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఈనెల 29వ తేదీ నుంచి జూలై 3వ తేదీ వరకు భుజ్ కాచ్‌లో జరుగనున్న 54వ సీనియర్ వుమెన్స్ నేషనల్ హ్యాండ్ బాల్ పోటీలలో తెలంగాణ క్రీడాకారులు పొల్గొననున్నారు. పోటీలకు ఎంపికైన తెలంగాణ జట్టు కెప్టెన్ సిహెచ్. నాగసాయి హమ్సిక, వైస్ కెప్టెన్ కొమ్ము తనిషా, సిఎస్. స్నిగ్ధ, డి. వైష్ణవి, జి. కీర్తన, పి. సింధూ, డి. సాయి ప్రసన్న, పి. అనూష, డి. ఊర్వశి, పి. స్రవంతి, కె. స్వప్న, భవాని, వి. అవంతిక, పి. మాధవి, జి. శ్రీ వాణి, జి. శ్రేయలకు తెలంగాణ రోడ్డు డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, రంగారెడ్డి జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు సోలిపురం వెంకట్‌రాంరెడ్డిలు శుభాకాంక్షలు తెలిపారు.

# చిన్నారుల అంకగణిత ప్రతిభకు వేదికగా 21వ తెలంగాణ సిప్ ప్రాడిజీ పోటీ



సోమాజిగూడ/మేజర్ న్యూస్:శంషాబాద్ సమీపంలోని క్లాసిక్ కన్వెన్షన్-3లో ఆదివారం ఉదయం నిర్వహించిన 21వ తెలంగాణ ప్రాంతీయ సిప్ ప్రాడిజీ పోటీ 2025 చిన్నారుల అంకగణిత నైపుణ్యాలకు వేదికైంది. భారతదేశంలోని ప్రముఖ పిల్లల నైపుణ్యాభివృద్ధి సంస్థ సిప్ అబాకస్ ఆధ్వర్యంలో ఈ పోటీ ఘనంగా నిర్వహించబడింది. ఈ పోటీలో రికార్డు స్థాయిలో 3,100 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ పోటీ మానసిక చురుకుదనంతో పాటు విద్యా నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ప్రత్యేకంగా రూపొందించబడినది. "మానవ కాలిక్యులేటర్లు"గా పేరుగాంచిన చిన్నారులు కేవలం 11 నిమిషాల్లో 200కి పైగా గణిత సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నించారు. ఈ పోటీ రెండు సెషన్లలో జరిగింది, ఒక్కో సెషన్‌లో 1,550 మంది విద్యార్థులు పోటీ పడ్డారు. ఈ సందర్భంగా సిప్ అకాడమీ డైరెక్టర్ సిబి శేఖర్ మాట్లాడుతూ, "అబాకస్ గణితానికి మాత్రమే పరిమితం కాదు. ఇది ఏకాగ్రత, వినడం, జ్ఞాపకశక్తి, పోటీ స్ఫూర్తి వంటి జీవిత నైపుణ్యాలను పెంపొందిస్తుంది. ఏ పోటీలోనైనా గెలిచేవాడూ ఉంటాడు, నేర్చుకునేవాడూ ఉంటాడు. పాల్గొనడమే ప్రగతికి మెట్టు" అని స్పష్టం చేశారు.పోటీలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులు

### ఏ పోటీలలో 3100 మంది విద్యార్థుల ఉత్సాహభరిత భాగస్వామ్యం

నవంబర్ 2025లో చెన్నైలో జరగనున్న అంతర్జాతీయ సిప్ ప్రాడిజీ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ కార్యక్రమానికి 23 రాష్ట్రాల నుండి మరియు 11 దేశాల నుండి 5,000 మందికి పైగా విద్యార్థులు హాజరయ్యే అవకాశం ఉంది.ఈ పోటీ సందర్భంగా సిప్ అకాడమీ శిక్షణలో అత్యున్నత స్థాయి అయిన గ్రాండ్ మాస్టర్ స్థాయిని పూర్తి చేసిన 300 మంది విద్యార్థులకు ఘనంగా స్నాతకోత్సవ వేడుక నిర్వహించారు.సంస్థ విస్తరణపై మాట్లాడిన శేఖర్, ప్రస్తుతం సిప్ అకాడమీ 23 రాష్ట్రాలు మరియు 11 దేశాలలో 1 మిలియన్ మందికి పైగా విద్యార్థులకు శిక్షణ ఇచ్చిందని, గుజరాత్, ఉత్తరప్రదేశ్, ఆస్ట్రేలియా తదితర ప్రాంతాల్లో మరింత విస్తరించాలని యోచిస్తున్నట్టు తెలిపారు. దేశవ్యాప్తంగా 1000 కేంద్రాలలో 1.75 లక్షల మంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారని, 5,000 మంది ఉపాధ్యాయులు, 1,500 పాఠశాలలతో కలిసి పని చేస్తున్నారని వివరించారు.తెలంగాణ సిప్ రాష్ట్ర అధిపతి భరత్ మాట్లాడుతూ, రాష్ట్రంలో 71 కేంద్రాలు ప్రస్తుతం పనిచేస్తున్నాయని, 10,300 మందికి పైగా విద్యార్థులు శిక్షణ పొందుతున్నారని, ఏడాది లోపు ఈ సంఖ్యను 100 కేంద్రాలకు పెంచాలన్న లక్ష్యంతో ఉన్నామని తెలిపారు.ఈ సందర్భంగా సిప్ గ్రీన్ ఇనిషియేటివ్‌ను ఉమా స్వామినాథన్ గారు హైలైట్ చేశారు. "క్రియేటింగ్ ఎ ఫారెస్ట్" అనే కార్యక్రమంలో భాగంగా జపనీస్ మియావాకి టెక్నిక్‌ను ఉపయోగించి సిప్ ఇప్పటికే ఐదు రాష్ట్రాల్లో అడవులను సృష్టించింది. ఇప్పుడు తెలంగాణ అటవీ శాఖతో కలిసి రాష్ట్రంలో తొలి మియావాకి అడవిని రూపొందించేందుకు సిద్ధమవుతోందనీ నిర్వాహకులు పేర్కొన్నారు.

# ఐవీ ఇప్పుడు 'ఎంటైన్ ఇండియా' పేరుతో..
# హైదరాబాద్‌లో ఇన్నోవేషన్ క్యాంపస్ ప్రారంభం



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: స్పోర్ట్స్, గేమింగ్ రంగాలలో ప్రముఖంగా ఉన్న 'ఐవీ' ఇప్పుడు తన పేరును మార్చుకుంది. భారత్‌లో తన కార్యకలాపాల కోసం 'ఎంటైన్ ఇండియా'గా రీ బ్రాండింగ్ చేసుకుంది. అదే సమయంలో హైదరాబాదులో అత్యాధునిక డిజిటల్ ఇన్నోవేషన్ క్యాంపస్‌ను కూడా ప్రారంభించింది. ఈ సందర్భంగా ఎంటైన్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అంతిల్ అన్బళగన్ మాట్లాడుతూ ఈ కేంద్రం ఎంటైన్ గ్లోబల్ టెక్నాలజీ డెలివరీకి కీలక పాత్ర పోషించనుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎంటైన్ చీఫ్ ప్రొడక్ట్, టెక్నాలజీ ఆఫీసర్ శట్టి బెన్స్ మాట్లాడుతూ ఇండియా ఎంటైన్ టెక్నాలజీ యంత్రాంగంలో ఒక కీలక భాగమన్నారు. ఇక్కడ ఉన్న డొమైన్ నైపుణ్యం, ఇన్నోవేషన్ సంస్కృతి, అభివృద్ధి చెందుతున్న ప్రతిభావంతుల బృందం ద్వారా ఎంటైన్ ఇండియా మా వ్యూహాత్మక ప్రణాళికలో కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ఈ క్యాంపస్ గ్లోబల్ ఎంటర్‌టైన్‌మెంట్ ఎకోసిస్టమ్ కోసం ఆధునిక ఉత్పత్తులు, ప్లాట్‌ఫారమ్‌లు నిర్మించే మా తదుపరి వృద్ధి దశకు దారితీస్తుందన్నారు. హైదరాబాద్ గ్లోబల్ కెపబిలిటీ సెంటర్ హబ్‌గా వేగంగా ఎదుగుతుందన్నారు. గ్లోబల్ స్థాయిలో స్పోర్ట్స్, గేమింగ్ రంగాల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో భారత్ నుంచి ప్రముఖ పాత్ర పోషించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

# ఇంద్రియ, ఆదిత్య బిర్లా జ్యువెలరీ, 25వ స్టోర్ దిల్ సుఖ్ నగర్‌లో
# హైదరాబాద్‌లో నాల్గవ స్టోర్ ప్రారంభం




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ఇంద్రియ, ఆదిత్య బిర్లా జ్యువెలరీ, ప్రారంభించిన ఒక సంవత్సరం కంటే తక్కువ సమయంలోనే, హైదరాబాద్‌లో నాల్గవ, దేశవ్యాప్తంగా తన 25వ స్టోర్‌ను ప్రారంభించడంతో ఒక ముఖ్యమైన మైలురాయిని జరుపుకుంది. దిల్‌సుఖ్‌నగర్‌లోని కొత్త స్టోర్ హైదరాబాద్‌లోఇప్పటికే ఉన్న కొండాపూర్, కొంపల్లి ఎ.ఎస్. రావు నగర్‌లోని ప్రదేశాలలో కలుస్తుంది. 'ఇంద్రియ' ఇప్పుడు ఉత్తర, దక్షిణ, పశ్చిమ భారతదేశంలో 25 స్టోర్లతో విస్తరించి ఉంది. వీటిలో ఢిల్లీలో ఐదు, హైదరాబాద్‌లో నాలుగు, ముంబై, పూణేలో మూడు, అహ్మదాబాద్, జైపూర్, పాట్నాలో రెండు, ఇండోర్, సూరత్, ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్‌లలో ఒక్కొక్కటి చొప్పున కలవు. కస్టమర్ల అభిరుచికి అనుగుణంగా ఆభరణాలను అందుబాటులోకి తేవాలన్న నిబద్ధతకు ఇది నిదర్శనం.

ఇంద్రియ సీఈఓ సందీప్ కోహ్లీ మాట్లాడుతూ, "ఇంద్రియ కేవలం వ్యక్తిత్వాన్ని మాత్రమే కాకుండా దానిని రూపొందించే గొప్ప సాంస్కృతిక, మరియు కళాత్మక వారసత్వాన్ని కూడా జరుపుకుంటుంది. మా తత్వశాస్త్రం విలక్షణమైన డిజైన్ వ్యక్తిగతీకరించిన సేవను, సంప్రదాయం పట్ల లోతైన గౌరవంతో మిళితం చేస్తుంది. ఒక సంవత్సరంలోపు మా 25వ స్టోర్‌ను ప్రారంభించిన సందర్భంగా, ఈ మైలురాయి కాలాతీతమైన సమకాలీనమైన ఆభరణాలకు పెరుగుతున్న డిమాండ్ ఉందనే మా నమ్మకాన్ని బలపరుస్తుంది. ఈ పెరుగుతున్న ఉనికి, దక్షిణ భారతదేశం యొక్క అభివృద్ధి చెందుతున్న అభిరుచులతో మరింత అర్థవంతంగా కనెక్ట్ అవ్వడానికి మాకు వీలు కల్పిస్తుంది. ఆదిత్య బిర్లా గ్రూప్ యొక్క విశ్వసనీయ వారసత్వంతో, ఇంద్రియ హైదరాబాద్‌లో తన మూలాలను విస్తరించింది, వారసత్వం, హస్తకళ సమకాలీన డిజైన్‌ను మిళితం చేసే హామీతో.

# మాజీ ముఖ్యమంత్రి టి. ఆంజయ్య పి.ఏ. టి. లక్ష్మినారాయణ (జై హనుమాన్ ) మృతి

- ఘనంగా నివాళులు అర్పించిన లక్ష్మినారాయణ అభిమానులు
- అంబర్‌పేట్‌లోని హిందూ శ్మశాన వాటికలో అంత్యక్రియలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మాజీ ముఖ్య మంత్రి స్వర్గీయ టి. ఆంజయ్య పి.ఏ., నమ్మిన బంటు,సంఘ సేవకుడు,ధార్మిక వ్యక్తి అయిన టి. లక్ష్మినారాయణ అలియాస్ జై హనుమాన్ (82),శనివారం ఉదయం చిక్కడపల్లిలోని అద్దె ఇంట్లో మృతి చెందారు. ఆయన గత కొంత కాలంగా అనారోగ్యంతో మంచంమీద పడి ఉన్నాడు. ఆకస్మాత్తుగా ఆయన శనివారం ఉదయం మృతి చెందారు. ఆయన మరణ వార్తను తెలుసుకున్న బస్తీవాసులు, ఆయన అభిమానులు,హనుమాన్ భక్తులు,సుందరయ్య పార్క్ వాకర్స్,అభిమానులు, ముదిరాజ్ సంఘం నేతలు,కులస్థులు భారీగా తరలివచ్చి,ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. గతంలో లక్ష్మినారాయణ ఏకంగా అప్పటి మాజీ ముఖ్యమంత్రి టి. ఆంజయ్యకు నమ్మిన బంటుగా, పి.ఏ.,ఆ తర్వాత ఢిల్లీలోకూడ కేంద్ర మంత్రిగా ఉన్న సమయంలో ఆంజయ్యకు పి.ఏ.గా పనిచేశాడు. కాని, చచ్చిపోయేవరకుకూడ ఆయనకు సొంత గూడుకు నోచుకోలేకపోయారు. ఈ వార్తను గత ఏళ్ళ క్రితం స్వయంగా "సూర్య" దినపత్రికలో ప్రత్యేక కథనాన్నికూడ ప్రచురించింది. అయితే అప్పట్లో బి.ఆర్.ఎస్. ప్రభుత్వం ఏమాత్రం ఆయనకు గూడును కేటాయించే విషయంలో పట్టించుకోలేదు. అంతేగాక, మృతి చెందిన లక్ష్మినారాయణ యువకుడిగా ఉన్నప్పటినుంచి కాంగ్రెస్ పార్టీ వీరాభిమానిగా ఉన్నప్పటికి, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతకూడ ఆయనకు సొంత గూడును కేటాయించకపోవడంతో, చివరివరకు లక్ష్మినారాయణ అద్దె ఇంట్లోనే తుది శ్వాస విడిచారు. ఆయన పార్థివ దేహనికి శనివారం మధ్యాహ్నం అంబర్‌పేట్‌లోని హిందూ శ్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు.

### కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను బేగంపేట విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికిన కేంద్ర ఏమ్మెల్యే టి. రాజాసింగ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నిజామాబాద్ జిల్లాలోని వినాయకనగర్‌లో పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించేందుకు బోర్డుకేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఆదివారం అధికార పర్యటనలో భాగంగా బేగంపేట్ విమానాశ్రయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా గోషామహల్ ఏమ్మెల్యే టి. రాజాసింగ్ ప్రత్యేకంగా కేంద్ర మంత్రి అమిత్ షాను మర్యాద పూర్వకంగాకల్సి శాలువాకప్పి ఘనంగా సత్కరించారు.

# గోల్కొండ కోటలో భక్తులకు తాగునీటి ప్యాకెట్లను అందజేసిన జలమండలి డివిజన్-3 అధికార సిబ్బంది



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గోల్కొండ కోటలో ప్రారంభం అయిన శ్రీ జగదాంబిక-శ్రీమహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాల ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం గోల్కొండ కోటలో జలమండలి డివిజన్-3 జి.ఎం. శ్రీను నాయక్ పర్యవేక్షణలో డి.జి.ఎం. సారథ్యంలో గోల్కొండ సెక్షన్ ఆధ్వర్యంలో భక్తులకు దప్పికను తీర్చేందుకు ప్రత్యేకంగా తాగునీటి పంపిణీ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టెక్నికల్ ఆఫీసర్ బి. నర్సింగ్‌రావు ప్రత్యేకంగా తమ సిబ్బందితోకల్సి భక్తులకు తాగునీటి ప్యాకెట్లను పంపిణీ చేశారు.

# పదవి విరమణ పొందుతున్న అంగన్‌వాడి గ్రేడ్-1 సూపర్‌వైజర్ చిల్కమర్రి పద్మావతికి ఘన సత్కారం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃఐ.సి.డి.ఎస్.గోల్కొండ ప్రాజెక్టులో గ్రేడ్-1 అంగన్‌వాడి సూపర్‌వైజర్‌గా విధులు నిర్వహిస్తున్న చిల్కమర్రి పద్మావతి ఈనెల 30వ తేదిన పదవి విరమణ గావిస్తున్న శుభ సందర్భంగా శనివారం సాయంత్రం ఆసిఫ్‌నగర్‌లోని దత్తాత్రేయకాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీహాల్‌లో పదవి ఉద్యోగ విరమణ కార్యక్రమం గోల్కొండ ప్రాజెక్టు సిబ్బంది తరపున ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గోల్కొండ ప్రాజెక్టు సి.డి.పి.ఓ. రేణుక విచ్చేసి,పదవి విరమణ పొందుతున్న చిల్కమర్రి పద్మావతిని ప్రత్యేకంగా శాలువాకప్పి ఘనంగా సత్కరించి, మెమోంటోను అందజేసి అభివందనలు తెలియజేశారు. అనంతరం చిల్కమర్రి పద్మావతి మాట్లాడుతూ మాతృ శాఖలో 43 ఏళ్ళ ప్రస్థానం ఏలా గడిచిందో తెలియకుండా పోయిందని,తనకు అన్ని విధాలుగా సహకరించిన పైస్థాయి అధికారులు,కిందిస్థాయి అధికారులు,సిబ్బంది సహకారంవల్ల తాను దిగ్విజయంగా ఇదే శాఖలో 43 ఏళ్ళ ప్రస్థానాన్ని పూర్తి చేసినట్లు,అందుకు అందరికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.మహిళా,శిశు సంక్షేమ శాఖలో వివిధ హోదాల్లో 43 ఏళ్ళ ప్రస్థానం పూర్తి చేసిన చిల్కమర్రి పద్మావతి గ్రేడ్ -1 సూపర్‌వైజర్ చిల్కమర్రి పద్మావతి 1982లో మొట్ట మొదటి సారిగా మహిళా,శిశు సంక్షేమ శాఖలో అంగన్‌వాడి టీచర్‌గా రంగ ప్రవేశం చేశారు. 1997లో గ్రేడ్-2 సూపర్‌వైజర్‌గా,2005లో బాల సదనంలో సూపరింటెండెంట్గా, 2012లో గ్రేడ్-1 సూపర్‌వైజర్‌గా,2017లో అంగన్‌వాడి హెల్ప్ లైన్,ఉమెన్స్ హెల్ప్ లైన్ సపోర్సిటంగ్ ఆఫీసర్‌గా, 2023లో కాలేజ్ ఏట్ హోమ్ సూపర్‌వైజర్‌గా పదవి బాధ్యతలు నిర్వహించారు. ఈ శాఖలోనే 43 ఏళ్ళపాటు వివిధ హోదాల్లో విధులు నిర్వహించి,పదవి విరమణ పొందుతున్నారు. ఈ పదవి విరమణ కార్యక్రమంలో ప్రాజెక్టు సూపర్‌వైజర్లు సబియా, సంగీత, రమ్య, హేమలత,శ్రీవిద్య,సువర్ణ,ఎ.ఎన్.ఎం. ఏలిజబెత్,కాలేజ్ ఏట్ హోమ్స్ కరుణ,శంకరమ్మ,గోల్కొండ ప్రాజెక్టు కార్యాలయ సిబ్బంది,అంగన్‌వాడి టీచర్లతోపాటు పద్మావతి కూతురు ప్రసన్న,అల్లుడు శ్రీకాంత్,కొడుకు,కోడళ్లు ప్రవీణ్ కేసవిప్రణయ్ ఆలేఖ్య తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ స్క్వాష్ ఓపెన్ 2025 - విజేతల కిరీటాలు పొందిన అథ్లెట్లు

- జూనియర్, సీనియర్, మాస్టర్స్ విభాగాల్లో గ్రాండ్ ఫినాలేను నిర్వహించిన సికింద్రాబాద్ క్లబ్



హైదరాబాద్, మేజర్ న్యూస్: ప్రతిష్టాత్మకమైన తెలంగాణ స్క్వాష్ ఓపెన్ 2025 ఈరోజుతో విజయవంతంగా ముగిసింది. సికింద్రాబాద్ క్లబ్ వేదికగా నిర్వహించిన ఈ వారం రోజుల టోర్నమెంట్‌లో దేశం నలుమూలల నుంచి వచ్చిన అత్యుత్తమ స్క్వాష్ క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. అథ్లెటిక్ ప్రతిభ, క్రీడాస్ఫూర్తి మరియు సంఘభావానికి ఈ టోర్నమెంట్ నిదర్శనంగా నిలిచింది.తుదిరోజు మ్యాచ్‌లు అద్భుతమైన ఉత్సాహంతో సాగాయి. అభిమానులు, కుటుంబ సభ్యులు, క్రీడాభిమానులతో స్టాండ్స్ నిండి పోయాయి. ఈ ఏడాది టోర్నీలో 150 మందికి పైగా క్రీడాకారులు పాల్గొనడం గమనార్హం. గత కొన్ని సంవత్సరాల్లో ఇదే అతిపెద్ద ఎడిషన్‌గా నిలిచింది.

## అంగరంగ వైభవంగా కొనసాగుతున్న గోల్కొండ కోటలోని

# శ్రీ జగదాంబిక -మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గోల్కొండలోని చారిత్రాత్మకమైన శ్రీ జగదాంబిక-శ్రీమహంకాళి అమ్మవారి బోనాల జాతర ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అమ్మవారికి భక్తులు రెండో బోనంను ఎంతో భక్తిశ్రద్ధలతో సమర్పించి, తమ మొక్కుబడులను తీర్చుకున్నారు. డప్పు వాయిద్యాలు, పోతరాజుల నృత్యాలు,వీరంగాలు,యువకుల కేరింతలు, శివసత్తుల సీగాలతో గోల్కొండ కోట మారుమ్రోగిపోయింది. బోనాల ఉత్సవాలకు జంట నగరాలతోపాటు,శివారు ప్రాంతాలు,ఇతర జిల్లాలు,ఇతర రాష్ట్రాలనుంచికూడ భక్తులు భారీగా తరలివచ్చి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఎంతో భక్తిభావంతో అమ్మవారికి రెండో బోనం సమర్పించి,తమ మొక్కుబడులు సమర్పించారు. గోల్కొండ కోటలో జరిగే బోనాల ఉత్సవాలను పర్యవేక్షించేందుకు రాష్ట్ర దేవాదాయ శాఖ కమీషనర్ ఎస్. వెంకట్రావు ప్రత్యేకంగా కిందిస్థాయి అధికారులతోకల్సి గోల్కొండ కోటకు విచ్చేసి,అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గోల్కొండ కోటలోని అమ్మవారి బోనాలను తిలకించేందుకు విచ్చేసే భక్తులందరికి ప్రశాంతంగా అమ్మవారి దర్శనం కల్పించేలా పోలీస్ శాఖతోపాటు దేవాదాయ అధికారుల సిబ్బందికి సూచించారు. ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నందున చేసిన ఏర్పాట్లను పర్యవేక్షించడం జరిగిందన్నారు. బోనాల ఉత్సవాల్లో విధులు కేటాయించిన అధికారులు,సిబ్బంది విధుల్లో ఉండాలని ,మెడికల్ స్టాల్‌ను ఏర్పాటు చేశామని, తాగునీటికి ఏలాంటి ఇబ్బంది కలుగకుండా జలమండలిద్వారా తాగునీటి స్టాల్‌ను, విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగకుండా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వచ్చే భక్తులను నిరంతరం పర్యవేక్షిస్తూ ఏర్పాటు చేసిన పోలీస్ పాయింట్,జూబ్లీహిల్స్ పోలీస్ కంట్రోల్ రూమ్‌ద్వారా నిరంతరం నిఘా పెట్టి పర్యవేక్షిస్తున్నామన్నారు. జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రిన్సిపల్ సెక్రెటరి శైలజా రామయ్యర్,దేవాదాయ శాఖ కమీషనర్ ఎస వెంకట్రావు,హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి,నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్, బల్దియా కమీషనర్ ఆర్.వి.కర్ణన్,హెచ్.ఎం.డి.ఏ. కమీషనర్ సర్ఫరాజ్ అహ్మద్,విద్యుత్ డైరెక్టర్ చక్రపాణిలు నియమించిన అధికారులకు జగదాంబిక మహంకాళి జాతర ప్రశాంతంగా జరిగేవిధంగా ఆదేశిస్తున్నారు. ఆదివారం అమ్మవారి రెండో బోనం బోనాల ఉత్సవాలకు సుమారు లక్షకుపైగా భక్తులు తరలివచ్చి,అమ్మవారికి బోనం సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బోనాల ఉత్సవాలను ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ చంటిబాబు,ఆలయ కమిటీ ఈ.ఓ. వసంతల ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి.

## మహంకాళి జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి : ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

సికింద్రాబాద్ మేజర్ న్యూస్: బోనాల ఉత్సవాలలో భాగంగా ఘటాల ఎదుర్కోళ్ళు సందర్భంగా ఆయన అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించిన మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్. పూజల అనంతరం ఘటాలకు అలంకరించే ఆభరణాలను ఎమ్మెల్యే అందజేశారు. ముందుగా ఆలయ అధికారులు వేద మంత్రాలతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే వెంట ఆలయ ఈవో మనోహర్ రెడ్డి, ట్రస్టీ కామేష్, మాజీ కార్పొరేటర్ అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, నాయకులు కిషోర్, సతీష్, మహేష్ యాదవ్, మహేందర్ తదితరులు ఉన్నారు.



## వీనుల విందుగా భిన్న భారతీయ నృత్య ప్రక్రియల జాతీయ నృత్యోత్సవం




రవీంద్రభారతి, మేజర్ న్యూస్ 29: భారతీయ శాస్త్రీయ నృత్యాలు అంటే సాధారణంగా కూచిపూడి భరత నాట్యం కథక్ కథాకలి ఒడిస్సీనే కాకుండా అరుదైన నృత్యాలు బోర్తాల్ , ధ్యుధిని కూడా భారతీయ జాతీయ నృత్యోత్సవాలు లో స్థానం పొందాయి. హైదరాబాద్ కి చెందిన ప్రముఖ సాంస్కృతిక సేవా సంస్థ సృజన నిర్వాహణలో కోల్ ఇండియా సహకారంతో సుజాత సదన్ ఆడిటోరియంలో రెండు రోజుల పాటు జాతీయ నృత్యోత్సవాలు కన్నుల పండుగగా నిర్వహించారు. పన్నెండు నృత్య ప్రక్రియలు వరుసగా భారత నాట్యం దేబజను బసు,సత్రియ హేమంగ బికాష్,కూచిపూడి రక్తిం చంద, మోహిని అత్తం అంతర దే,గౌండియా డాక్టర్ సౌమ్యా, బోర్తాల్ కల్యాణ్ శర్మ బృందం, మణిపూరి మిత్రా, బిహు క్వీన్ మెయిదాస్,కథక్ రూమిలీ రాయ్, ఒడిస్సీ త్రిషదాస్, కథాకళి హరి కమల్, ధ్యుధోని ఈనాశ్రీ కలిత ప్రదర్శించారు. ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమంలో కోల్ ఇండియా ప్రతినిధి పిఎం ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ.. జాతి సమైక్యత కళలు సాహిత్యానికి దోహదం చేస్తాయన్నారు. సృజన నిర్వాహకురాలు అంజనా చౌదరి మాట్లాడుతూ.. జాతీయ నృత్య ఉత్సవాలు ప్రతి ఏటా తమ సంస్థ నిర్వహిస్తోందని ఇందుకు కోల్ ఇండియా కు కృతజ్ఞతలు తెలిపారు వేదిక పై మాలబికా మిత్ర , మౌహ ముఖర్జీ రమ్యా నాయుడు పాల్గొన్నారు.

## వృద్ధ మహిళా ఇంటిని కబ్జా చేసిన వ్యక్తిమీద కఠిన చర్యలు తీసుకోవాలంటూ అరె కటిక అభివృద్ధి సంఘం ధర్నా

అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః గౌలిగూడ జంగల్ విఠోబా దేవాలయం సమీపంలోగల ఇంటి స్థలంలో గత 60 సంవత్సరాలుగా నివసిస్తున్న 75 సంవత్సరాల వృద్ధురాలు అయిన గౌలికార్ జానాబాయి ఇంటి స్థలాన్ని విఠల్‌రావుకుటుం బీకులుకల్సి,ఇంటి స్థలాన్ని కాజేస్తున్నారని,కోర్టులో తాను గెలిచినట్లు తప్పుడు కాగితాలు సృష్టించి, జానాబాయిని ఇంటిలోనున్న సామాన్లను రోడ్డుమీద పడేసి,ఆమెను ఇంటినుఇచి వెళ్ళగొట్టా రని, ఆ వృద్ధ మహిళాను ఆదుకుని,తగిన న్యాయం చేయాలని అరె కటిక అభివృద్ధి సంఘం ఈనెల 25వ తేదిన భూకబ్జాకు పాల్పడిన వ్యక్తి ఇంటివద్ద ధర్నా నిర్వహించారు. వృద్దురాలు అద్దెకు ఉంటున్నట్లు తప్పుడు కాగితాలు సృష్టించి, కోర్టుకు తప్పుడు డాక్యుమెంట్లు సమర్పించి, అతనికి అనుకూలంగా తీర్పు వచ్చిందంటూ వృద్దురాలిని ఇంటిని బలవంతంగా ఖాళీ చేయించాడని,ఆమెకు ఓ కూతురు, ఓ కొడుకులు ఉన్న వారిద్దరి మతిస్థిమితంలేదని,వృద్దురాలికి ఏవరు దిక్కులేనం




దునే,కబ్జాదారుడు ఆమె ఇంటి స్థలాన్ని కాజేందుకు కుట్ర పన్నాడని, వృద్దురాలికి మానవతాధృక్పథంలో బస్తీవాసులందరు అండగా నిలిచి, ఆమెకు తగిన మద్ధతును ప్రకటించడం జరిగిందని,ఆ వృద్దురాలికి న్యాయం జరిగేవరకు తాము ఆందోళనను చేపడతామని సంఘం నేతలు తెలిపారు. ఈ నిరసన ధర్నా కార్యక్రమంలో అరె కటిక అభివృద్ధి సంఘం అధ్యక్షులు జి. ఆశోక్‌కుమార్,జి.ఎస్. రాజేష్, కోశాధికారి కె.డి. దినేష్, బి.బజరంగ్,సరస్వతి బాయి, జి. రాజేష్, శంకర్,జి రమేష్,కె. వెంకటేష్‌తోపాటు అరె కటిక సంఘం బంధు, మిత్రులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా శ్రీ జగన్నాథ రథయాత్ర

### శ్రీ జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్ర దేవి దివ్య రథాల ఊరేగింపు, పౌరాణిక వైదిక పాత్రల తోలుబొమ్మల ప్రదర్శన



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ కృష్ణ కాన్షియస్‌నెస్ (ఇస్కాన్) అత్తాపూర్ ఆధ్వర్యంలో, తమ 4వ వార్షిక శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవం ఆదివారం హైదరాబాద్‌లోని అత్తాపూర్‌లో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక ఉత్సవంలో ఆలయ గర్భగుడిలోని శ్రీ జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్ర దేవి బయటకు వచ్చి, దివ్య రథాలపై ఊరేగింపుతో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ రథయాత్ర అత్తాపూర్‌లోని ఇస్కాన్ ఆలయం నుండి మధ్యాహ్నం 1గంటకు ప్రారంభమై, సాయంత్రం 6 గంటలకు అత్తాపూర్‌లోని పిల్లర్ నెంబర్ 173, సామ భూపాల రెడ్డి గార్డెన్స్ వద్ద ముగిసింది. తర్వాత,సామ భూపాల రెడ్డి గార్డెన్స్, అత్తాపూర్ నందు శ్రీ హరినామ కీర్తనలు, శ్రావ్యమైన భజనలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్సాహ భరితంగా నిర్వహించారు. పౌరాణిక వైదిక పాత్రల తోలుబొమ్మలతో రామాయణ ఘట్టాలను ప్రదర్శించారు. భక్తులందరికీ చప్పన్ (56) భోగ నైవేద్య దర్శనం కల్పించారు. అలాగే, ఈ రథయాత్ర సందర్భంగా వేలాది భక్తులు పాల్గొని, అందమైన పూలతో అలంకరించిన స్వామివారి రథాన్ని భక్తి శ్రద్ధలతో లాగారు. శ్రీకృష్ణుని పవిత్ర నామాలను పారవశ్యంతో పాడుతూ, నృత్యం చేస్తూ భక్తులు ఆనంద పరవశులయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వేల కొలది భక్త జనం శ్రీ జగన్నాథుని దివ్య దర్శనం, ఆశీస్సులను పొందారు.

## క్రిసోల్ సోలార్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : సహజవనరులైన సోలార్ ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పిలుపునిచ్చారు. ఆదివారం కొంపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన క్రిసోల్ సోలార్ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి జోగు రామన్నలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సహజ వనరులైన సౌరవిద్యుత్ ను అందరూ వినియోగించుకోవడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మాజీ ఎంపీపీ సన్న కవితా శ్రీశైలం యాదవ్, పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, జీడిమెట్ల డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,
సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు
ఆసక్తిగల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# ఆలయ నిర్మాణం పుస్తకావిష్కరణ ..

**ఆవిష్కరించిన ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారుడు వేంనరేందర్ రెడ్డి**

**ఆలయ నిర్మాణ శిల్పులకు 'ఆలయ నిర్మాణం' పుస్తకం ఎంతో ఉపయోగకరం**



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : శిల్పాగమ శాస్త్రాలను అనుసరించి, ఆలయ నిర్మాణ పద్ధతులను, డిజైన్లతో సహా రచించిన 'ఆలయ నిర్మాణం' పుస్తకాన్ని ముఖ్యమంత్రి సలహాదారుడు, వేంనరేందర్ రెడ్డి . ఆదివారం నగరంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. భూ పరీక్ష నుంచి ప్రతిష్ట వరకు గల వివిధ నిర్మాణ దశలు, ఉపపీఠం నుంచి కలశం వరకు, గర్భాలయం నుంచి గోపురం వరకు వివరాలతో పాటు చిత్రాలను కూడా పొందుపరిచడం గొప్ప విషయం అన్నారు. ఈ పుస్తకం ఆలయ నిర్మాణ శిల్పులకు ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ సందర్భంగా రచయిత డా. పి. సుబ్రమణి, సంపాదకుడు డా. ఈమని శివనాగిరెడ్డిలను, ఈ పుస్తక ముద్రణకు ఆర్థిక సహాయాన్ని అందించిన ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ఉప అధ్యక్షులు మొగళ్ల రాజిరెడ్డిని వేంనరేందర్ రెడ్డి అభినందించారు. ఈ పుస్తకం దేవాదాయ శాఖ, తిరుమల తిరుపతి దేవస్థానాలు, ఇంకా రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఆగమ శిల్పశాస్త్రాల్లోని విషయాలతో పాటు ఆలయ వివిధ భాగాలను ప్రమాణస్థితంగా వేసిన చిత్రాలు తెలుగు శిల్పులకు అందుబాటులోకి తేవాలని ఈ పుస్తకం ముద్రించినట్లు.మొగళ్ళ రాజిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, శిల్పి బి. వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జెల్దివిద్యాధర్ 'విహంగవీక్షణం' సమీక్షావ్యాసాలు ఆవిష్కరణ!



ముషీరాబాద్,మేజర్న్యూస్ :విమల సాహితీ సమితి ఆధ్వర్యంలో 1.'విహంగవీక్షణం' సమీక్షణం -డా.జెల్ది విద్యాధర్ సమీక్షావ్యాసాలు 2.'అనుదీపాలు' కవితాసంపుటి శివపురపు అనురాధ రచన -ఈ రెండు పుస్తకాల ఆవిష్కరణ సభ సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఆవిష్కరణ జరిగాయి.సాహితీవేత్త బిక్కికృష్ణ సభాధ్యక్షత వహించారు. పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్ ముఖ్యఅతిథిగా హాజరై పుస్తకాలను ఆవిష్కరించారు. డా.పి.విజయలక్ష్మి పండిట్, డా.రాధాకుసుమ, డా.మామిడాల శైలజ, తురుమెళ్ళ క ళ్యాణి,కవయిత్రి శైలజామిత్ర, వ్యాఖ్యాన కళాప్రవీణ పెద్దూరి వెంకటదాసు ,వర్ష కొండూరు, డా.జెల్ది విద్యాధర్,శివపురపు అనురాధ,డా.ఝాన్సీ ముడుంబైలు పాల్గొన్నారు. 40మంది కవులు, కవయిత్రులచే ఈ సందర్భంగా కవిసమ్మేళనం జరిగింది.20పుస్తకాల సమీక్షా వ్యాసాలు 'విహంగవీక్షణం'లో ఉన్నాయి.50వచన కవితలు అనురాధ 'అనుదీపాలు' కవితాసంపుటి ఉన్నాయి.పద్మశ్రీ ఇనాక్ ఈ పుస్తకాల రచయితలను అభినందించారు. విమల సాహితీ చేస్తున్న సాహితీసేవను ప్రశంసించారు.

## జాబేర్ పాషా 'అగరు ధూపం ఊదు పొగ'కవిత్వం ఆవిష్కరణ



ముషీరాబాద్,మేజర్న్యూస్ : జాబేర్పాషా(దుబాయ్) తొలి కవితాసంపుటి 'అగరు ధూపం ఊదు పొగ' పుస్తకావిష్కరణ సభ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. కటుకోజ్వల ఆనందాచారి సభకు అధ్యక్షత వహించారు. గుంటూరు లక్ష్మీనరసయ్య పుస్తకాన్ని ఆవిష్కరించి కవిని అభినందించారు. దేశంలో ముస్లింలు, హిందూవుల మధ్య సామరస్యం ,ప్రేమ వెల్లువిరియాలనే ఆకాంక్ష జాబేర్పాషా కవిత్వంలో ఉందని ,ప్రజల మధ్య సామరస్యాన్నికవి కోరుతున్నాడని పేర్కొన్నారు. కవి యాకూబ్, జాబేర్ పాషా గురువు, కవయిత్రి సుజాత నాంపల్లి, నాగిళ్ళ రమేశ్,తగుళ్ళ గోపాల్,అనంతోజు మోమనక్రృష్ణ -పాల్గొన్నారు.కవిసంగమం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

## ప్రజాపంథా డీవీకృష్ణ 3 వర్ధంతి సభ...



ముషీరాబాద్,మేజర్న్యూస్ : విప్లవోద్యమ నేత, శ్రామికవర్గ యోధుడు,ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి డీవీకృష్ణ 3 వ వర్ధంతి సభ సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగింది.సీపీఐ(ఎంఎల్) మాస్లైన్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. కే.రమ,డి.పాపారావు,కేజీరాంచందర్ అతిథులుగా పాల్గొన్నారు. పతనం వైపు పెట్టుబడిదారీ విధానం,ఫాసిస్టు విధానాలు -అంశంపై ప్రసంగాలు జరిగాయి. డీవీకృష్ణకు నేతలు,కార్యకర్తలు ఘననివాళులు అర్పించారు.ఆయన నిస్వార్థ ప్రజాసేవను, అంకితభావాన్ని వక్తలు కీర్తించారు.

## గుర్తుతెలియని మగ వ్యక్తి మృతదేహం బేగంపేట్ మెట్రో స్టేషన్ సమీపంలో విషాద ఘటన



సోమాజిగూడ/మేజర్ న్యూస్: బేగంపేట్ మెట్రో స్టేషన్ కింద ఈరోజు ఉదయం విషాద ఘటన చోటు చేసుకుంది. ఉదయం సుమారు 6.30 గంటల సమయంలో మెట్రో పిల్లర్ నెంబర్ %జ%1404 వద్ద సుమారు 50-55 సంవత్సరాల వయసు గల గుర్తుతెలియని మగ వ్యక్తి మృతదేహం కనిపించడం స్థానికంగా కలకలం రేపింది.సమాచారం అందుకున్న వెంటనే పంజాగుట్ట పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. కేసు నమోదు చేసిన అనంతరం, మృతదేహాన్ని గాంధీ హాస్పిటల్ మార్చురీకి తరలించి భద్రపరిచారు. ఇప్పటివరకు మృతుని గుర్తింపు నిర్ధారణ కాలేదన్నారు పోలీసులు.మృతుని విషయమై సమాచారం ఉన్నవారు లేదా అతనిని గుర్తించగలిగే వారు పంజాగుట్ట పోలీస్ స్టేషన్ను సంప్రదించవచ్చని పోలీసులు కోరుతున్నారు. మరిన్ని వివరాలకు %ూ×% నరేష్ 87126 61275 లేదా 87125 72064 నంబర్లను సంప్రదించవచ్చున్నారు.పోలీసులు మరణ కారణాన్ని నిర్ధారించేందుకు పలు కోణాల్లో దర్యాప్తు జరుపుతున్నారు.

## పుస్తకావిష్కరణ



డా. విజయ లక్ష్మి పండిట్ రాసిన 4 తెలుగు కథా సంపుటాలను హిందీ లోకి అనువదించారు.హిందీ కథా సంపుటాన్ని ఎస్ వీ కే లో ఆవిష్కరించారు.విశ్వ చైతన్యంతో రచయితలు మమేకం కావాలని ఆవిష్కర్త నరసింహప్ప పేర్కొన్నారు.
**: ముషీరాబాద్ మేజర్ న్యూస్**


## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే 'మర్రి' పరామర్శ





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి సర్కిల్ ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ లోని వేర్వేరు ప్రాంతాల్లో మరణించిన మృతుల కుటుంబాలను ఆదివారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి (ఎంఆర్ఆర్) పరామర్శించా రు. ప్రేమ్ విజయనగర్ కాలనీ కి చెందిన మాజీ కౌన్సిలర్ వేముల వెంకటేష్ కుటుంబానికి చెందిన వేముల శ్రీనివాస్ కుమారుడు వేముల ప్రమోద్ కుమార్ కన్నుమూశారు. సమాచారం అందుకున్న మల్కాజిగిరి ఎమ్మె ల్యే రాజశేఖర్ రెడ్డి మృతుని నివాసానికి వెళ్లి వేముల ప్రమోద్ కుమార్ భౌతిక కాయానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించా రు. అదే విధంగా బీజెఆర్ నగర్ కు చెందిన జంగరాజు తండ్రి జంగా శామ్యూల్, శ్రీకాంత్ యాదవ్ మామ మల్లేష్ యాదవ్ ఇటీవల మరణించారు. వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి తన ప్రగాఢ సంతా పం తెలిపారు. నివాళులర్పించిన వారిలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరుశు రాం రెడ్డి, జేఏసీ వెంకన్న, మాజీ కార్పొరేటర్లు ఏకే మురుగేష్, జగదీష్ గౌడ్, మేకల రాము యాదవ్, బైరు అనిల్, నవీన్ యాదవ్, ఉపేం దర్, తులసీ సురేష్, ఫరీద్, వంశీ, శివగౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరంలో పాల్గొన్న లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు పవన్ కుమార్ గౌడ్





సీతాఫలమండి, మేజర్ న్యూస్: తలసేమియా వ్యాధి బారిన పడ్డ చిన్నారుల సహాయార్థం అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన సికింద్రాబాద్ జోన్ ఆధ్వర్యంలో బౌద్ధనగర్ గాంధీ విగ్రహం వద్ద ఆదివారం నిర్వహించిన రక్తదాన శిబిరంను, లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్, ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల్ శ్రీనివాస్ గుప్తాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తదాతలకు సర్టిఫికేట్స్ అందజేశారు. కార్యక్రమం లో డాక్టర్ బాలు, నాగమళ్ళ సుధాకర్, ప్రభాకర్, కె. శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు శైలందర్, రవీందర్ సాగర్, బాబు రావు లు పాలొన్నారు.

## ఘనంగా 'విశ్వపుత్రిక గజల్ ఫౌండేషన్' వార్షికోత్సవం : డా.పి.విజయలక్ష్మి పండిట్



ముషీరాబాద్,మేజర్న్యూస్ : విశ్వపుత్రిక గజల్ ఫౌండేషన్ (వీజీఎఫ్- వ్యవస్థాపకులు-డాక్టర్ పి.విజయలక్ష్మి పండిట్), భారతీయ సాహిత్య అనువాద ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గజల్ హిందీ అనువాద గ్రంథాలు ఆవిష్కరణ సభ సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగింది. జాతీయ పురస్కారాల ప్రదానం, కవిసమ్మేళనం ఈ సందర్భంగా నిర్వ హించారు. డా.బిక్కికృష్ణ, యం. నరసింహప్ప(ముఖ్యఅతిథి),కంఠంనేని రవిశంకర్,వైఎస్ఆర్శర్మ,మువ్వా శ్రీనివాసరావు,జెల్ది విద్యాధర్రావు,సురారం శంకర్, డీఎన్వి రామవర్మ,మిరియాల రాధాకృష్ణ,కాంతికృష్ణ,యలవర్తి ధనలక్ష్మి అతిథులుగా పాల్గొన్నారు.వీజీఎఫ్ జాతీయ జీవనసాఫల్యపురస్కార గ్రహీతలు -ప్రొ.డా.ఆలూరు సుభాష్బాబు, భగీరథ,డా.పి.సునందబాయి, వీజీఎఫ్ జాతీయ లిటరరీ పురస్కార గ్రహీతలు -డా.యం. యశోదాదేవి,విజయగోలి,రాచకొండ మల్లికార్జున్రావు, మారేపల్లి భువనేశ్వరి, వీజీఎఫ్ గజల్స్పురస్కార గ్రహీతలు-12మంది,గజల్స్ పుస్తకాలకు వీజీఎఫ్ జాతీయ పురస్కారాలు 9పుస్తకాలకు ప్రదానం చేసారు.గజల్ గాయకులకు వీజీఎఫ్ జాతీయ పురస్కారాలు10మందికి ప్రదానం చేసారు. 40కవులు,కవయిత్రులచే కవిసమ్మేళనం నిర్వహించారు.రాధాకుసుమ, పద్మశ్రీలత, శ్రీపేరి కార్యక్రమాన్ని సమన్వయం చేసారు.